POSTAL REG NO GDP-38/2017-2019

بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:**
సయ్యద్ రసూల్
నియాజ్
**ఉపసంపాదకులు:**
ముహమ్మద్
అక్బర్

# బదర్
తెలుగు వార పత్రిక
The Weekly
BADAR
Qadian
Telugu

సంపుటి
2
సంచిక
48
వార్షిక చందా
300/-రూ॥

www.akhbarbadrqadian.in

30 నవంబర్ 2017, 11 రబిఉల్ అవ్వల్ 1439 హి.ఖ, 30 నబువ్వత్ 1396, హి.శ,

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు.

**(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించగలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచూ సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్)*

**ఎవరు లేని స్టేషన్‌ను చూసి మేము మోసపోయామని గ్రహించాము. కూర్చోవడానికి మంచం కూడ దొరకని పరిస్థితి. తినడానికి భోజన సదుపాయం కూడ ఎక్కడ కనిపించడం లేదు. కాని ఈ సంఘటన ద్వారా మిగితా భవిష్యవాణి కూడ పూర్తి గావించబడినదని తెలుసుకొని మా అందరికి అక్కడ ఎవరో పెద్ద విందును ఏర్పాటు చేసినట్లుగా , అన్ని రకాల పిండి వంటకాలు మాకు వడ్డించినట్లుగా ఆనందించాను.**

**ప్రవచనములు: హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం**

94 వ నిదర్శనము: ఒకసారి నేను లుదియాన నుండి ఖాదియాన్‌కు రైలులో వస్తున్నాను. నాతో పాటు నా సేవకుడు షేక్ అహ్మద్ అలి మరియు కొందరు అనుచరులు గలరు. నేను ప్రయాణం ప్రారంభించిన కొద్ది సేపటికి నిద్ర వచ్చినట్లు అయిన తరువాత నాపై దైవవాణి అవతరించినది. “ **నిస్ఫ్ తెర నిస్ఫ్ అమాలిఖ్ రా** ” వెంటనే ఇది వారసత్వ సంపద, వారసులలో ఎవరో చనిపోవడం ద్వార దక్కుతుందని హృదయంలో ఆలోచనను కల్పించడం జరిగింది. అంతేగాకా అమాలిఖ్ అనగా నా పిన్నాన కుమారుడు, అతడు ఈ జమాఅత్‌ను వ్యతిరేకించేవాడు. ఎత్తు ఉండేవాడు. మొత్తానికి అల్లాహ్ తాలా నన్ను మూసా (అ) తో పోల్చడం అతనిని మూసా (అ) శత్రువుతో పోల్చడం జరిగింది. నేను ఖాదియాన్ చేరుకోగానే నాకు ఒక వార్త అందింది. అదేమనగా, మా బంధువులలో ఇమాం బి.బి అనబడే ఒక మహిళ అనారోగ్యంనకు గురి అయినది. ఆ విధముగా కొన్ని రోజుల తరువాత ఆమే మరణించినది. మేము ఇరువురం కాకుండ వారికి మరో వారసులు లేరు. కావున ఆమే ఆస్థిగా ఉన్న భూమిలో సగం భాగం నాకు వచ్చినది, సగ భాగం మా పిన్ననాన్నా కుమారులకు వెళ్ళింది. ఈ విధముగా ఆ భవిష్యవాణి పూర్తి అయినది. అది పూర్తి కావడానికి, దాని గూర్చి సాక్ష్యము ఇవ్వడానికి పూర్తిగా ఒక జమాఅత్ గలదు. అంతేగాకా షేక్ హామిద్ అలి కూడ నేటికి జీవించే ఉన్నారు.

95వ నిదర్శనము: ఒకసారి లుదియాన నుండి పటియాలకు వెళ్ళవలసి వచ్చింది. నాతో పాటు మరల షేక్ హామిద్ అలి మరియు హూషియార్‌పూర్ జిల్లాకు చెందిన టాండా తాలుకాలోని ఒక గ్రామానికి చెందిన ఫతహ్ ఖాన్ మరియు అంబాలా క్యాంటీన్‌కు చెందిన అబ్దుర్రహీం మొ॥ వారు ఉండిరి. వీరే గాకా మరి కొందరు కూడ గలరు కాని వారి పేర్లు నాకు సరిగా గుర్తుకులేవు. మేము ప్రయాణించవలసిన రోజు ఉదయం నాకు దైవవాణి అందింది. అదేమనగా మా ఈ ప్రయాణంలో మాకు కొంత నష్టము వాటిల్లును. అందుకు నేను నాతో ప్రయాణించే వారందరిని నమాజ్ చేసి దుఆ చేయండి, ఎందుకనగా నాకు ఇప్పుడిప్పుడే దైవవాణి అందినది. అదే విధముగా అందరం కలసి దుఆ చేసి ప్రయాణం ప్రారంభించాము. అన్ని రకాలుగా క్షేమముగా మేము పటియాలకు చేరుకున్నాము. మేము స్టేషన్ బయటకు చేరుకోగానే భారతదేశ ప్రధాన మంతి ప్రతినిధి ముహమ్మద్ అసన్ మరియు అతని కార్యవర్గ సభ్యులు మొత్తానికి 18 కార్లను వారి కోసం సిద్ధముగా ఉ ంచడంను చూసాను. మరి కొంత దూరం వెళ్ళగా బహుశా 7వేలకు పైగా ప్రజలు వారిని కలువడం కోరకు వచ్చిరి. ఇప్పటి వరకు క్షేమముగానే గడిచింది. ఎలాంటి నష్టము వాటిల్లలేదు. ఎలాంటి ఇబ్బంది కలుగలేదు. కాని మేము తిరుగు ప్రయాణం చేస్తున్నప్పుడు మరల ఆ మంత్రి గారి దూత తన సోదరుడు సయ్యద్ ముహమ్మద్ హుసైన్ గారితో ఆ కాలంలో వారు పార్లమెంట్ సభ్యులుగా కూడ ఉండిరి. వారు నన్ను రైలులో సాగనంపుటకు ఆ స్టేషన్‌కు నాతో పాటు చేరుకొనిరి. వారితో నవాబ్ అలి ఖాన్ గారు కూడ ఉండిరి. రైలు ప్రయాణించడానికి మరి కొంత సమయం గలదని తెలుసుకున్నాక ఇంతలో అసర్ నమాజ్ చేసుకుందామని నేను వజూ చేసుకోవడం కోసం నా కోటును తీసివేసి ఆ ప్రతినిధి గారి ఒక సేవకునికి పట్టుకోవడం కోసం ఇచ్చాను. ఆ తరువాత మేము మరల ఆ కోటు వేసుకొని నమాజ్ చేసుకున్నాము. ఆ కోటులో ప్రయాణ ఖర్చుల కోసం కొంత డబ్బు ఉండెను. అందులో నుండే రైలు టికెట్‌ను కొనుకోవలసి ఉండెను. నేను టికెట్ తీసుకోవాడానికి జేబులో చేయి పెట్టగా అందులో డబ్బులు లేవని నాకు తెలిసింది. అనగా డబ్బులు ఉన్న రుమాలు జేబులో లేదు. కోటు విడిచినప్పుడు ఎక్కడో పడిపోయినదని అర్థమైపోయినది. ఈ సంఘటనతో నాకు బాధ కలుగుటకు బదులు నాకుసంతోషం కల్గింది. ఎందుకనగా ఆ భవిష్యవాణిలో కొంత భాగం పూర్తి అయినది. ఆ తరువాత మేము టికెట్‌ను కొనుగోలు చేయు ఏర్పాట్లు చేసుకొని రైలులో ప్రయాణం ప్రారంభించాము. మేము దొహరాయే స్టేషన్‌కు బహుశా రాత్రి 10 గంటలకు చేరుకున్నాము. అక్కడ కేవలం 5 నిమిషాల కోసం మాత్రమే రైలు నిలుస్తుంది. నాతో ప్రయాణిస్తున్న అబ్దుర్రహంగారు ఒక ఆంగ్లేయున్ని లుదియానా వచ్చినదా? అని ప్రశ్నించగా, అతడు ఆటపట్టించుటకు, లేదా మరేదైన స్వార్థ బుద్ధితో వచ్చిందని సమాధానం ఇచ్చెను. అందుకు మేమందరం అక్కడే తొందర తొందరగా దిగినాము. ఇంతలోనే రైలు ప్రయాణించసాగింది. కొద్ది సమయంలోనే ఎవరు లేని స్టేషన్‌ను చూసి మేము మోసపోయామని గ్రహించాము. కూర్చోవడానికి మంచం కూడ దొరకని పరిస్థితి. తినడానికి భోజన సదుపాయం కూడ ఎక్కడ కనిపించడం లేదు. కాని ఈ సంఘటన ద్వారా మిగితా భవిష్యవాణి కూడ పూర్తి గావించబడినదని తెలుసుకొని మా అందరికి అక్కడ ఎవరో పెద్ద విందును ఏర్పాటు చేసినట్లుగా , అన్ని రకాల పిండి వంటకాలు మాకు వడ్డించినట్లుగా ఆనందించాను. కొంత సమయం తరువాత స్టేషన్ మాస్టర్ బయటకు వచ్చెను. వారు విసయం తెలుసుకొని ఎవరో ఆట పట్టించడం కోసమే మీతో ఇలా చెప్పి మిమ్ము ఇబ్బందికి గురి చేశారని బాధను వ్యక్తపరుస్తూ, అర్థ రాత్రివేళ ఒక సరుకుల రైలు వస్తుంది అందులో అవకాశం ఉ న్నచో మిమ్ము అందులో కూర్చోబెట్టి పంపించెదనని సమాధానం ఇచ్చెను. ఆ తరువాత వెంటనే వారు ఈ విషయంను తెల్పుచూ టెలిగ్రాం ద్వారా పై వారికి సందేశాన్ని పంపెను. అందుకు అవకాశం ఉన్నదని తిరిగి సందేశం వచ్చినది. ఆ విధముగా మేము అర్థ రాత్రి మరల ప్రయాణించి తిరిగి లుధియాన చేరుకున్నాము. మొత్తానికి ఈ విధముగా ఆ భవిష్యవాణి పూర్తి అయినది.

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 255-258)**

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి ఆఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

### అల్లాహ్ వైపు ఆహ్వానితుని వెలుగులో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం చరితము

అనువాదం : అల్లాహ్‌వైపు ఆహ్వానించు, సత్కార్యములు చేయువానికంటే ఉత్తముడు ఎవడు కలడు ? మరియు నేను విధేయులలోని వాడనని అనును. మంచి, చెడు సమానము కాలేవు. నీవు చెడుకు ఉన్నత ప్రవర్తనతో సమాధానమునిమ్ము. తద్వారా ఆ వ్యక్తి, మీ మధ్య గల శత్రుత్వం మాయమై స్నేహితునిగా మారును.

**(హామీమ్ సజ్దాహ్ 34-36)**

(బాధింపబడినను) ఈ విధమైన ప్రవర్తన సహన శీలురకు, దైవ కారుణ్యాన్ని పొందిన వారికే ఇది సాధ్యమగును.

అనగా ! నేడు ప్రతీ ఒక్కరిని ఆహ్వానించుటయే మన కార్యము. కావున సత్ స్వభావము కలవారే మోక్షమును పొందును.

అల్లాహ్ తాలా ప్రవక్తలను ప్రపంచములో దైవ ఏకత్వ స్థాపనకే అవతరింపజేయును. వారందరూ ప్రజలను ఒకే ఆరాధకునివైపు ఆహ్వానించి మీ దైవం ఒకే దైవమని, ఆయననే ఆరాధించి, ఆయన శక్తులను విశ్వసించమని బోధిస్తారు. మన యజమాని, మార్గదర్శి హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా (స.అ.స) ఏ స్ఫూర్తి, అంకితభావం, చిత్తశుద్ధితో అల్లాహ్ వైపు ఆహ్వాన మహోన్నత కార్యాన్ని నిర్వర్తించినారు. హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా (స.అ.స) సత్యప్రేమి హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఈ మహోన్నత లక్ష్యాన్ని పూరించుటకే అవతరించిరి. వారు కూడా తమ యజమాని (స) వలె అల్లాహ్ వైపు ఆహ్వాన కార్యాన్ని అద్భుతంగా నెరవేర్చినారు. ఈ కార్యములలోనే తమ జీవితపు చరమాంకం వరకు నిమగ్నమైయున్నారు. తమ రచనల ఉపన్యాసాల, ఉపదేశాల ద్వారా సత్య దైవ విజ్ఞానపు నదిని ప్రవహింపచేసి దైవ ప్రాణులను బహుదైవారాధన, పాపము నుండి విముక్తుల్ని చేసి, సత్య విశ్వాస నిధిని ఇచ్చినారు. మరియు దైవాజ్ఞతో ఈ కార్యాన్ని పరిపూర్ణంగా నిర్వర్తించు మహోన్నతమైన జమాత్‌ను స్థాపించిరి. అల్లాహ్‌వైపు ఆహ్వానించుటయే దీని ముఖ్య విధి.

వారి అవతరణ సమయంలో ప్రపంచము "జహరల్ ఫసాది ఫిల్‌బర్రి వల్ బహర్" అను దృశ్యమును చూపుతున్నది. ఇస్లాం నావ నడి సముద్రములో చిక్కుకుని నిస్సహాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నది. ఈ పరిస్థితుల్లో ఇస్లాం దీన స్థితిని గూర్చి వారి ఆవేదనను ఈ క్రింది పద్యముతో అర్థము చేసుకోవచ్చును.

ఆ ఆవేదన, కలతలే వారిని ఇస్లాం విజయానికై రాత్రులలో అల్లాహ్ ఆస్థానములో మొకరిల్లుటకు ప్రేరేపించెను.

అనగా ! నేను ముహమ్మద్ (స.అ.స) ధర్మ దీన స్థితిని చూడలేను. ఓ నా పరిపాలకుడా నన్ను విజయుడ్ని, సఫలీకృతుడిని చేయుము. ఈ ఆవేదనావస్థలోనే వారు అల్లాహ్‌తో దుఆలు చేయుచూ ప్రచారపు మహోన్నత కార్యాన్ని ప్రారంభించి జీవిత చరమాంకం వరకు కొనసాగించిరి. ఈ ప్రపంచానికి ఆశావహ జీవితాన్ని తెలుపుతూ ఇట్లు సెలవిచ్చిరి : "ఖుదా తాలా ప్రపంచాన్ని ఈ యుగములో అంధకారములో చూచి, సోమరితనం, అవిశ్వాసం, బహుదైవారాధనలో మునిగియుండుటను గమనించి, విశ్వాసము, సత్యము, దైవభీతి, ఉన్నత ప్రవర్తన అంతమగుటను గమనించి నన్ను పంపెను. ఆయన మరలా ప్రపంచములో విజ్ఞాన, ఆచరణ, నైతిక, విశ్వాస సత్యాన్ని స్థాపించుటకై నన్ను అవతరింపజేసెను".

మరలా ఇట్లు తెలిపిరి : "అల్లాహ్ తాలా భూమిపై వివిధ ప్రాంతాలలో నివసిస్తున్న యూరప్ లేదా ఆసియా పవిత్ర స్వభావము గల ఆత్మలన్నిటిని ఏకత్వ వాదంవైపు పిలిచి తన దాసులను ఒకే ధర్మముపై ఏకం చేయదలిచాడు".

కావున వారు (అ) దైవాజ్ఞతో మార్గభ్రష్టులందరినీ ఏకత్వ ఆస్థానమువైపు ఆహ్వానించిరి. ఈ విషయాన్నే తమరు ఇట్లు తెలిపిరి : "నా సానుభూతికి ముఖ్యోద్దేశం ఏమనగా - నేను ఒక బంగారు గని పొందినాను. నాకు వజ్రముల నిధి జాడ తెలిసినది. అదృష్టవశాత్తు ఆ నిధిలో నాకు ఒక ప్రకాశపు, అమూల్యమైన వైఢూర్యము లభించింది. అది ఎంతటి అమూల్యమైనదనగా దానిని నా ఈ ప్రపంచ సహోదరులందరికీ పంచిననూ ప్రపంచములో నేడు ఎవరి వద్దనైతే అత్యధిక బంగారము కలదో వానికంటే కూడా వీరు ధనికులగుదురు. ఆ వైఢూర్యము ఏమిటి ? సత్యదైవం. ఇంత గొప్ప నిధిని పొందిన నేను నా సహోదరులను దీని నుండి దూరముంచుట భావ్యమేనా ? వీరి అంధకారము, విపత్కర పరిస్థితిపై నా ప్రాణం ఆవేదన చెందుతున్నది. ఆకాశ ధనముతో వీరి ఇల్లు నిండాలని నేను ఆకాంక్షిస్తున్నాను. మరియు సత్యము, విశ్వసనీయత ఆభరణాలతో వీరి ఒడులు పూరింపబడాలని తలుస్తున్నాను. ప్రతీ ప్రాణి తన తోటి ప్రాణుల పట్ల సానుభూతిని కలిగియుండును. కావున అల్లాహ్ వైపు ఆహ్వానించువారు ప్రాణుల పట్ల అత్యధికమైన సానుభూతిని కనబర్చుట సాధరణమే. అందుకే నేను మానవులను అత్యధికంగా ప్రేమిస్తున్నాను" (అర్బయీన్ నెం.1)

ఇంకనూ ఇట్లు తెలిపిరి : "తనకంటూ ఒక దైవం కలదని తెలుసుకోని మానవుడు ఎంతటి దురదృష్టవంతుడు. ఆయనే సర్వాధికారి. మన ఖుదాయే మన స్వర్గము. మన అత్యున్నత అనుభూతులన్నీ ఆయనలోనే కలవు. ఎందుకనగా మేము ఆయనను దర్శించినాము. ప్రతీ సౌందర్యాన్ని ఆయనలోనే పొందినాము. ఈ ధనాన్ని సంపాదించుటకు జీవితాన్నే వెచ్చించవలసి వస్తున్నది. ఈ మాణిక్యము కొనదగినదే. అయితే తనను తానే కోల్పోవలసి వచ్చును. ఓ దీనులారా ! మీరీ చెలిమెను చేరండి. అది మీ దాహాన్ని తీరుస్తుంది. ఇది జీవనపు చెలిమా ? మిమ్ము రక్షిస్తుంది. నేనేం చేయను. ఈ శుభవార్తను ఎట్లు మీ హృదయాలలో నిలపను ? ప్రజలు వినుటకు ఏ ఢంకా మోగించి ఇదిగో ఈయనే మీ దేవుడని తెలుపను ? వీరి చెవులు వినుటకు ఏ మందుతో వైద్యము చేయను ?"

(రూహానీ ఖజాయిన్ సంపుటి 19, కిష్తీనూహ్ పుట 21, 22).

హుజూర్ (అ.స) ఇస్లాంలోకి వైభవంగా ఆహ్వానిస్తూ ఇట్లు తెలిపిరి :- "నా చేతిలో ఒక జ్యోతి కలదు. నా వద్దకు వచ్చు వ్యక్తి తప్పక ఆ జ్యోతి నుండి లాభాన్ని పొందును. ఎవరైతే సందేహం, సంశయంతో దూరంగా వెళతారో వారు అంధకారంలో పడవేయబడతారు. నేను ఈ కాలపు ఆశ్రయ స్థానాన్ని. నన్ను చేరువారు దొంగల, దోపిడీదారుల, క్రూర మృగాలతో రక్షింపబడతారు. కానీ నా ఆశ్రయం నుండి దూరముండువారికి ప్రతీచోట మరణం పొంచి ఉంది. వారి శవాలకు కూడా రక్షణ లేదు"

(రూహానీ ఖజాయిన్ సంపుటి 3, ఫతహ్ ఇస్లామ్ పుట 34)

అనగా ! స్వచ్ఛత, సత్యముతో నావైపు వచ్చుటలోనే మీకు రక్షణ కలదు. అన్ని వైపులా క్రూరమృగాలే కలవు. నేను మాత్రమే ఆశ్రయ స్థానాన్ని.

పాఠకులారా ! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)కు అల్లాహ్ వైపు

( 10 వ పేజీలో చదువుము)

# జుమా ప్రసంగము

మీ లక్ష్యము ఎల్లప్పుడు **ఫస్తబికుల్ ఖైరాత్** (అల్ బఖరహ్:149) యే కావలెనని, అనగా మీరు సత్కార్యములలో ఎల్లప్పుడు అహమహమితో ముందడుగు వేయుటకు ప్రయత్నించుమని అల్లాహ్ తాలా విశ్వాసులకు అదేశించెను. సత్కార్యములను చేయువారిని, సత్కార్యములను ప్రోత్సహించువారిని అల్లాహ్ తాలా ఉత్తమ పురుషులుగా పేర్కొనెను.

తాను వ్యభిచారం చేయలేదు, దొంగతనం చేయలేదు, హత్యలు చేయలేదని ఎంతో ఉత్సాహంగా చెప్పుకోవడం గర్వించ దగిన విషయం కాదు. చెడు కార్యముల నుండి రక్షించుకోవడం కూడ ఒక గర్వమేనా?, ప్రత్యేకత అనబడునా?. దొంగతనం చేసినచో చేతులు నరికి వేయబడుననే వాస్తవం అతనికి తెలుసు. నేటి చట్టం ప్రకారం అతనిని బంధించి జైలుకు పంపించడం జరుగుతుంది. అల్లాహ్ దృష్టిలో చెడుల నుండి దూరముండుటయే ఇస్లాం కాదు.

మానవుని కొరకు రెండు విషయాలు చాలా అవసరము. ఒకటి పాపకృత్యముల నుండి దూరముగా ఉంటూ, సత్కార్యముల వైపు పరుగెత్త వలెను. సత్కార్యములకు కూడ రెండు కోణములు గలవు. అందులో ప్రథమముది, పాపములను వీడుట, రెండవది పుణ్యమును పెంచుకొనుట. పుణ్యఫలములను పెంచుకోకుండా అనగా ఇతరులకు ప్రయోజనం చేకూర్చకుండా కేవలం పాపములను వీడుట వలన మానవుడు పరిపూర్ణుడు కాలేడు.

మానవుడు విశ్వాసంలో ఎదిగినప్పుడు, అల్లాహ్ తాలాపై నమ్మకంను పెంచుకున్నప్పుడు, కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కోసమే సత్కార్యములు చేయుచున్నప్పుడు అతనికి అల్లాహ్ తాలా మిక్కిలి సత్కార్యములు చేయు భాగ్యమును కల్పించును. అందుకు తగిన సదుపాయాలను కల్పించును.

ధర్మబద్ధమైన ప్రాపంచిక అభిరుచులను, ఆనంధములను కూడ హద్దులు దాటి వాడకపోవడం కూడ పుణ్యమనబడును. ఉదా॥ అన్నపానియాలను అల్లాహ్ తాలా నిషేదించలేదు. కాని ఒకవ్యక్తి అదే పనిగా రాత్రింభవళ్ళు అన్నపానియాలను సేకరిస్తూ నేను ధార్మిక ప్రగతికి కృషి చేయుచన్నాను అని తెల్పినచో ఎలా ఉండును. వాస్తవానికి ఈ ప్రాపంచిక అభిరుచులలో అల్లాహ్ తాలా మానవ అంతర్గత శక్తులు బలహీనపడ కుండ ఉండుటకు ఏర్పాటు చేసెను.

పుణ్యకార్యములు ఎలా ఉండవలెననగా హృదయంలో ఎల్లప్పుడు పుణ్యకార్యపు ఆలోచనలే కలుగవలెను. ఈ విషయమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: "సహజమైన ఉత్సాహంతో చూపు మానవ సానుభూతి **ఈఇత ఇజిల్ ఖుర్బా** అనబడుతుంది. ఈ క్రమ పద్దతిలో గల దైవ ఉద్దేశం ఏమనగా, మీరు పూర్తిగా సత్కార్యులు కాదలచినచో తమ పుణ్యమును **ఈఇత ఇజిల్ ఖుర్బా** స్థాయికి పెంచుకోవలెను. అనగా సహజంగానే ఒక వస్తువు అభివృద్ధి చెందుతూ తన కేంద్రమునకు చేరునంత వరకు అది సంపూర్ణతను పొందలేదు.

అల్లాహ్ తాలా ప్రీతి కొరకు మనము పుణ్యకార్యములను చేయువారమగుటకు అల్లాహ్ తాలా మనందిరిన అనుగ్రహించుగాకా! అల్లాహ్ తాలా మన కొరకు విధించిన ఫస్తబికుల్ ఖైరాత్ లక్ష్యమును చేరువారమగుదుము గాకా!. (ఆమీన్).

**సయ్యద్నా అమీరుల్ ముమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ. 27 అక్టోబర్ 2017 (27 ఇఖా 1396 హి.ష) తేదీన బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُولُهٗ

أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِينَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّينِ ۔

اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِينُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ ۔

صِرَاطَ الَّذِينَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّينَ ۔

మీ లక్ష్యము ఎల్లప్పుడు **ఫస్తబికుల్ ఖైరాత్** (అల్ బఖరహ్:149) యే కావలెనని, అనగా మీరు సత్కార్యములలో ఎల్లప్పుడు అహమహమితో ముందడుగు వేయుటకు ప్రయత్నించుమని అల్లాహ్ తాలా విశ్వాసులకు అదేశించెను. సత్కార్యములను చేయువారిని, సత్కార్యములను ప్రోత్సహించువారిని అల్లాహ్ తాలా ఉత్తమ పురుషులుగా పేర్కొనెను. అల్లాహ్ తాలా వారిని గూర్చి పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఈ విధముగా తెలుపెను. **ఇన్నల్లజీన ఆమను వ ఆమిలు స్వాలిహాతి ఉలాఇక హుం ఖైరుల్ బరియ్య** ( బయ్యినహ్:8) అనగా విశ్వానమును అవలంబించి, సత్కార్యములను ఆచరించు వారు నిశ్చయముగా ఉత్తమోత్తమ ప్రాణులు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ విషయమును గూర్చి సంక్షిప్తముగా ఒక చోట ఇలా తెల్పిరి: "మానవుడు తన కర్తవ్యమును నెరవేర్చవలెను. సత్కార్యములలో ప్రగతి సాధించవలెను."

(మల్ఫూజాత్ సంపుటి 10, పుట 15)

పై సూక్తిని గూర్చి తెల్పుచు మరల వారు (అ) ఇట్లనిరి: "సత్కార్యములలో ప్రగతి సాధించుట, పుణ్యకార్యములు చేయుట, మంచిగా ప్రవర్తించుట వంటియే ఒక ముసల్మానుడిని, ఒక విశ్వాసిని స్వచ్ఛమైన విశ్వాసునిగా మార్చును. అందుకోసం మనము ఎల్లప్పుడు ప్రయత్నిస్తుండాలి. ఈ విషయంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహదీస్‌ల ద్వారా మనకు ఎంతో స్పష్టమైన మార్గదర్శకాన్ని ఇవ్వడం జరిగింది. ఉదా॥ పుణ్యకార్యము అనగా ఏమిటో, ఆ పుణ్య కార్యమును ఏ విధముగా సాధించగలమో, పుణ్యకార్యములు చేయుటకు దేవున్ని ఎందుకు మనస్ఫూర్తిగా విశ్వసించవలెను, విశ్వాన ప్రామాణికము ఏమిటి?, ఆ విశ్వాన ప్రామానికమును మనము ఏవిధముగా పెంచుకోవచ్చును?, ఏ ఏ మార్గల ద్వారా పుణ్యకార్యములను చేపట్టవచ్చును?, పుణ్యకార్యములు ఎన్ని రకాలుగా గలవు?, ఏ ఏ అంశాలలో పుణ్యకార్యము తలపెట్టవచ్చును?, ఈ పుణ్యకార్యముల చేయువారికి అల్లాహ్ తాలా ఏ విధముగా ప్రతిఫలమును ఇచ్చును? అనే మొ॥ విషయములను గూర్చి తెల్పినారు. అంతేగాకా మరల వారు ఇలా తెల్పిరి: అనుమతించబడిన వస్తువులను వాటి ఉపయోగ పరిమితిని దాటి అన్యాయ ఉపయోగించరాదు. ఒకవేళ అలా ఉపయోగించినచో అది పుణ్యకార్యము అనబడదు. అదే విధముగా ఒక విశ్వాసి తన మంచితనాన్ని ఏ స్థాయి వరకు పెంచుకోవచ్చును అనే విషయమును కూడ వారు తెలియపర్చిరి. ఇలా మొత్తానికి వారు (అ) పుణ్యకార్యముల విశిష్టతలను గూర్చి, వాటి వాస్తవికతను గూర్చి, వాటి లక్ష్యమును గూర్చి వివిధ సందర్భాలలో, వివిధ రకాలుగా విడమర్చి

చెప్పినారు. నేను ఇప్పుడు వాటిలో నుండి కొన్నింటిని మీ ముందు ప్రస్తావించెదను. వారు (అ) పుణ్యమును గూర్చి తెల్పుచూ, బాహ్యముగా ఒక చిన్న పుణ్యము కూడ అల్లాహ్ తాలా ప్రీతిని పొందుటకు ఏ విధముగా కారణమగుతుందో ఇలా వివరించిరి.

"పుణ్యకార్యము ఇస్లాం ధర్మమును అర్థం చేసుకొనుటకు, అల్లాహ్ సామీప్యంను పొందుటకు ఒక మెట్టు వలె ఉపయోగపడును. కావున పుణ్యకార్యపు విలువను గుర్తించుము. షైతాన్ అన్ని మార్గాల నుండి ప్రజలను అడ్డుకొనును. అది సన్మార్గము నుండి ప్రజలను దారి మళ్ళించును. ఉదా॥ రాత్రి వేళ వంటలు అధికముగా చేశారు, ఉదయం వరకు ఆ వంటలు చల్లబడినవి. ఉదయం వేళ భోజనం ప్రారంభించే సమయానికి ఒక బిచ్చగాడు వాడు వచ్చి ఆకలిగా ఉంది అన్నం పెట్టండి అమ్మా అని అరుస్తాడు. అప్పుడు ఆ ఇంటి యజమాని రాత్రి వేళ మిగిలిన భోజనాన్ని అతనికి వేయమని సలహా ఇస్తాడు. అప్పుడు అది పుణ్యం అనబడుతుందా?, మిగిలిన చలి అన్నము అలా మూలకు ఉండేదే కాదా?, భోగభాగ్యములను అనుభవించు వారు ఆ చలి అన్నంను ఎన్నడు భుజించును?. అందుకే అల్లాహ్ తాలా ఈ విధముగా తెలుపెను. **"వ యుత్ఇమూన అత్తఅమ అలా హుబ్బిహీ మిస్కీనన్ వ యతీమన్ వ అసీరా"** (అద్దహర్:9) **అత్తఅమ్** అనే పదానికి సరైన అర్థం మనస్సు మెచ్చిన భోజనం. పాచిపోయిన, లేదా రాత్రి మిగిలిన భోనము **అత్తఅమ్** అనబడదు. మొత్తానికి వేడి వేడిగా పసందైన భోజనంతో ఉన్న పళ్ళెంలో నుండి ఆ బిచ్చగాడికి కొంత తీసి వేసినప్పుడు అది పుణ్యకార్యము అనబడుతుంది. "

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 75. ఎడిషన్ 1985).**

వేడి వేడి భోజనం ఎదురుగా ఉండగా ఒక బిచ్చగాడు వచ్చి భిక్షాటన చేయగా, లేదా ఒక పేద వాడు భోజనవేళకు రాగా తన పళ్ళెంలో నుండి తీసి వడ్డించినచో అది పుణ్యకార్యము అనబడుతుంది. అంతేగాని నేను వేడి వేడిఆ రుచికరమైన భోజనమును ఆరగించెదను, నీవు ఆ బిచ్చగాడికి రాత్రి మిగిలిన భోజనంను వేయమని కుటుంబ సభ్యులకు చెప్పడం పుణ్యకార్యమనబడదు. ఇంత లోతుగా మానవుడు ఆలోచించినప్పుడే అతడు నిజమైన పుణ్యమును సాధించుకోగలడు. అందుకే నిజమైన పుణ్యమును సాధించుకొనుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి. అల్లాహ్ తాలాపై పూర్తి విశ్వాసం లేనిదే ఈ పుణ్యము సిద్ధించదు. ఈ విషయమును తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మరొక చోట ఇట్లు తెల్పిరి: "నిజమైన పుణ్యమును పొందుటకు అల్లాహ్ తాలాపై పూర్తి విశ్వాసాన్ని ఏర్పర్చుకోవాలి. ఎందుకనగా ప్రాపంచిక అధికారులకు ఇంట్లో ఎవరు అందరిముందు ఏమి చేయుచున్నారు, చాటుగా ఎవరు ఏమి చేయుచున్నారో తెలియదు. ఒకవేళ ఎవరైన నోటితో మంచిని కోరుచున్నప్పుడు అల్లాహ్ అతనిని ముట్టడించును అనే భయం లేనప్పుడే అతని హృదయంలో మరేదైన ఆలోచనను కల్గి ఉండును. ప్రపంచములోని ఏ ప్రభుత్వానికి అయినా ప్రజలు భయపడినప్పుడు ఆ భయం రాత్రింభవళ్ళు, అంధాకారములో, వెలుగులో, ఒంటరి తనంలో, అందరిలో ఉన్నప్పుడు, ఎడారిలో ఉన్నప్పుడు, జనావసాలలో ఉన్నప్పుడు, ఇంట్లో ఉన్నప్పుడు, వీధిలో ఉన్నప్పుడు అన్ని చోట్ల ఒకేలా ఉండదు. అందుకే సుగుణాల సంస్కరణ కొరకు అన్ని వేళల, అన్ని సమయాలలో, వారి ఆలోచనల, వారి ఆచరణల వారి మనస్సులో గల ఆంతర్యము తెలిసిన ఒక ఉనికిపై తప్పక విశ్వాసంను పెంచుకోవలసి ఉండును."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 313).

ఆ ఉనికి అల్లాహ్ తాలాది కాకుండా మరొకరిది కాదు. ఒకవేళ ఈ విశ్వాసం ఉన్నచో, ఇంతటి విశ్వాస ప్రామాణికము ఉన్నచో, ఎల్లప్పుడు అల్లాహ్ తాలా భీతి వారిలో ఉన్నచో అప్పుడే మానవుడు నిజమైన పుణ్యమును సాధించును.

మరల వారు (అ) వాస్తవ పుణ్యమును గూర్చి తెల్పుచు ఇట్లనిరి: "నిష్టాపరత అనగా దుష్టత్వ అఇ సూక్ష్మమైన విషయాల నుండి దూరముండుట. కాని గుర్తుంచుకోవలసిన ముఖ్య విషయం ఏమిటనగా, ఒక వ్యక్తి నేను ఎవరి ధనమును దొంగలించలేదు, ఎవరి ధనమును ఎత్తుకెళ్ళలేదు, ఎవరి సంపధను ఆక్రమించలేదు, చెడు మార్గాల ద్వారా సంపాదించలేదు. చెడు చూపులు చూడలేదు, వ్యభిచారం చేయలేదు కావున నేను పుణ్యాత్ముడనని తనను తాను ప్రచారం చేసుకున్నచో దైవజనుల దానిని చూసి పరిహసించెదరు. ఎందుకనగా ఒకవేళ ఆ వ్యక్తి ఆయా పనులకు పాల్పడినచో, దొంగతనం చేసినచో, ఇతరుల సొత్తు దోచుకున్నచో వారు శిక్షించబడుదురు. అందుకే ఒక దైవ జనుడి దృష్టిలో ఇది పుణ్యకార్యము అనబడదు. వాస్తవానికి నిజమైన పుణ్యము ఏమనగా మానవుడు మానవ సేవలో నిమగ్నం కావలెను. అంతేగాకా అల్లాహ్ తాలా మార్గములో స్వచ్ఛతతో, సంపూర్ణ విధేయతతో నడుచుకుంటూ అతని మార్గంలో చివరికి ప్రాణంను కూడ త్యాగం చేయుటకు సిద్ధముగా ఉండాలి. అందుకోసమే అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పినాడు. **ఇన్న ల్లాహా మ అల్లజీన అత్తకొ వల్లజీన హుం మొహ్సినీన్.** (అన్నహల్ :129). అనగా దుష్టత్వముల నుండి దూరం ఉంటూ, వెను వెంటనే సత్కార్యములను ఆచరించు వారితో అల్లాహ్ ఉండును. సాత్కార్యములు చేయకుండా కేవలం దుష్టత్వముల నుండి దూరం ఉండడము పుణ్యము అనబడదు. ప్రజలలో వ్యభిచారం చేకుండా ఉన్నవారు, హత్యలు చేయని వారు, దొంగతనం చేయనివారు, దోచుకోని వారు అనేకులు ఉన్నప్పటికి వారు దైవ మార్గంలో ఎలాంటి స్వాభిమానంను, విధేయతను కనబర్చలేదు లేదా వారు మానవ జాతికి ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చలేదు. ఇలాంటి ఏ సత్కార్యమును వారు నిర్వర్తించలేదు. కావున పై పనులను లెక్కింపజేయుచూ తనను తాను పుణ్యాత్ములలో లెక్కింప జేసుకున్నచో వారు మూర్ఖులు అనబడుదురు. ఎందుకనగా ఇవి చెడు మార్గాలు. కేవలం ఈ మాత్రం మంచి పనులకే తమను తాము దైవజనులలో లెక్కింపజేసుకోవడం సరికాదు. "

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 241-242)

మరల ఈ విషయంలో మిక్కిలి వివరణ ఇస్తూ వారు (అ) ఇట్లనిరి: "తాను వ్యభిచారం చేయలేదు, దొంగతనం చేయలేదు, హత్యలు చేయలేదని ఎంతో ఉత్సాహంగా చెప్పుకోవడం గర్వించ దగిన విషయం కాదు. చెడు కార్యముల నుండి రక్షించుకోవడం కూడ ఒక గర్వమేనా?, ప్రత్యేకత అనబడునా?. దొంగతనం చేసినచో చేతులు నరికి వేయబడుననే వాస్తవం అతనికి తెలుసు. నేటి చట్టం ప్రకారం అతనిని బంధించి జైలుకు పంపించడం జరుగుతుంది. అల్లాహ్ దృష్టిలో చెడుల నుండి దూరముండుటయే ఇస్లాం కాదు. ఎప్పటి వరకైతే మానవుడు చెడులను విడనాడి, పూర్తిగా సత్కార్యములను అలవర్చుకోనంత వరకు అతడు ఆ ఆధ్యాత్మిక జీవితంలోకి సజీవంగా ప్రవేశించలేడు. సత్కార్యములు అహారం వంటివి. ఏ విధముగానైతే మానవుడు భోజనం లేకుండా సజీవంగా ఉండలేడో, అదే విధముగా సత్కార్యములు లేకుండా అతని ఆత్మ సజీవంగా ఉండలేదు. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 371-372)

ఈ పరిస్థితి విశ్వాసంలో ప్రగతి చెందినప్పుడే సాధ్యమవుతుంది. అల్లాహ్ తాలాపై విశ్వాసం ఏ స్థాయిలో ఉండాలి?, ఈ ప్రామాణికము కూడ మానవుని అంతరాత్మ మరియు ఆచరణలు రెండు ఒకే విధముగా ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది. అంతేగాని కేవలం ప్రదర్శన పూరితమైన విశ్వాసం కాకూడదు. ఏ విధముగానైతే విషం నష్టాన్ని కల్గించునో, దానిని సేవించినచో ప్రాణం పోతుందనే నమ్మకం ఎలా ఉ

ఉడునో అదే విధముగా విశ్వాసం ఉండవలెను. అదే విధముగా పాము పుట్టలో వ్రేలు పెట్టినచో అది ఏ విధముగా కాటేస్తుందని భయం కల్గునో అదే విధముగా ఒకవేళ నేను పాపములు చేసినచో అల్లాహ్ తాలా అనుక్షణం కనిపెట్టుచూనే ఉన్నాడు, కావున ఒకరోజు తప్పక శిక్షించుననే నమ్మకం కూడ ఉండాలి. అల్లాహ్ తాలా తెల్పినట్లుగా సత్కార్యములకు అతడు ప్రతిఫలములను అందించును. మానవుడు తలపెట్టు ప్రతి కార్యములో అల్లాహ్ తాలా స్వభావం బహిర్గతము కావలెను. నా ప్రతి పనిని అల్లాహ్ తాలా పర్యవేక్షిస్తున్నాడు అనే భావన ఎల్లవేళల కల్గి ఉండవలెను. వాస్తవానికి సత్కార్యము అనగా అంతర్గత, బహిర్గతలు రెండు ఒకే విధముగా ఉండవలెను. ఎవరి హృదయం, ఆచరణలు ఒకేలా ఉండునో అతడు భూమిపై దేవదూత వలె నడుచును. ఒక నాస్తికుడు సద్గుణాలను పొందు స్థాయి వరకు చేరుకోలేడు. ప్రతి ఫలితము విశ్వాసం వలనే లభిస్తుంది. అందుకే పాము పుట్టను చూసిన తరువాత ఎవరు కూడ అందులో వ్రేలు పెట్టుటకు సహసించరు. ఒక విషపు బిందువు కూడ ప్రమాదకరమని తెలిసి, దాని వలన ప్రాణం పోవునని గ్రహించినప్పుడు ఇతరులు దానిని త్రాగకుండా చూసుకోవడం మన విశ్వాస భాధ్యత".

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 313-314, ఎడిషన్ 1985)

విశ్వాసము మరింత ధృడపడుటను గూర్చి తెల్పుచూ వారిట్లనిరి: " ప్రతి పవిత్రత, పుణ్యము దేవునిపై గల విశ్వాసంపై ఆధారపడి ఉండును. దేవునిపై నమ్మకము ఎంత బలహీనముగా ఉండునో సత్కార్యములలో అంతే బలహీనత, అలసత్వము ఏర్పడును. కాని విశ్వాసము ఎంత ధృడముగా ఉండునో, సమస్త లక్షణములతో సహా అల్లాహ్ తాలాను ఎంతగా విశ్వసింతురో అంతగానే మానవుని కర్మలలో విచిత్ర మార్పులు ఏర్పడును. అల్లాహ్‌ను విశ్వసించువాడు పాపములకు పాల్పడలేడు. ఎందుకనగా ఆ విశ్వాసం మానవుని తుచ్ఛ శక్తులను, పాపపు ఆనవాళ్ళను కోసి వేయును. ఒకరి కన్నులు పీకి వేయబడినచో అతడు చెడు చూపు ఎలా చూడగలడు. కనుల ద్వారా పాపమునకు ఎలా పాల్పడ గలడు, చేతులు కోసివేసినచో ఆయా అవయవములకు సంబంధించిన పాపములు ఎలా చేయగలడు. అదే విధముగా ఒక వ్యక్తి ప్రశాంత ఆత్మను పొందిన స్థితిలో ఉన్నప్పుడు ప్రశాంత ఆత్మ అతన్ని అంధునిగా చేయును. అతని కనులలో పాపశక్తి ఉండదు. అతడు చూసినను అతని కన్నులకు పాపము కనిపించదు. ఎందుకనగా వారిలో గల చెడు దృష్టికి చెందిన కోరికలు నశింపజేయబడును. వారికి చెవులు ఉన్నను వారు ఆలకించలేరు. అనగా వారు పాపమునకు దోహదపడు మాటలను వినుటకు ఇష్టపడరు. అదే విధముగా అతని మనో వాంచలు, తుచ్ఛ కోరికలు, వ్యామోహపు కోరికలు అన్ని కోసివేయబడును. పాపమునకు ఒడిగట్టే అన్ని అవయవాలపై మరణం ఆవహించును. అవి పూర్తిగా కళేబరంగా మారును. అందరు అల్లాహ్ ప్రీతికి లోబడి ఉందురు. అతని సహకారము లేనిదే ఒక్క అడుగు కూడ ముందుకు వేయలేరు. దేవునిపై స్వచ్ఛమైన విశ్వాసం ఉన్న వారి స్థితి ఇది. దీని ఫలితముగా వారికి పూర్తి ప్రశాంతత చేకూరును. ఇదే మానవుని జీవిత పరమార్థం కావలెను. మన జమాఅత్ వారికి కూడ ఈ జీవిత పరమార్థం చాలా అవసరం. పూర్తి ప్రశాంత వంతమైన జీవితంను పొందుటకు సంపూర్ణమైన విశ్వాసం కావలెను. అందుకే మన జమాఅత్ సభ్యులు అన్నింటి కన్న ముందు అల్లాహ్ తాలాపై సంపూర్ణ విశ్వాసమును కల్గి ఉండుటకు ప్రయత్నించవలెను. "

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 244-245)

వారు (అ) మనకు ఇచ్చిన లక్ష్యము ఇది. స్వచ్ఛమైన విశ్వాసం కల్గి ఉన్నప్పుడే సత్కార్యములు సాధ్యమగును. అప్పుడే మనము **ఫస్తబికుల్ ఖైరాత్** వర్గంలో చేరుదుము. ఆ తరువాత **ఖైరుల్ బరియ్య** లో లెక్కింప బడుదుము. మరల వారు (అ) సత్కార్యపు కోణములను వివరిస్తూ ఇట్లనిరి: " మానవుని కొరకు రెండు విషయాలు చాలా అవసరము. ఒకటి పాపకృత్యముల నుండి దూరముగా ఉంటూ, సత్కార్యముల వైపు పరుగెత్త వలెను. సత్కార్యములకు కూడ రెండు కోణములు గలవు. అందులో ప్రథమముది, పాపములను వీడుట, రెండవది పుణ్యమును పెంచుకొనుట. పుణ్యఫలములను పెంచుకోకుండా అనగా ఇతరులకు ప్రయోజనం చేకూర్చకుండా కేవలం పాపములను వీడుట వలన మానవుడు పరిపూర్ణుడు కాలేడు. అతడు తనను తాను ఎంత వరకు మార్చుకున్నాడో ఈ విషయం ద్వారనే తెలుస్తుంది. అల్లాహ్ తాలా గుణగణాలను గూర్చిన అవగాహన మానవునికి ఉన్నప్పుడు, వాటిపై విశ్వాసం కల్గినప్పుడు మాత్రమే ఈ స్థాయి దక్కుతుంది. మానవునికి వీటి అవగాహన లేనంత వరకు అతడు చెడులను వీడలేడు. ఇలాంటి స్థితిలో ఇతరులకు ప్రయోజనం చేకూర్చడం చాలా దూరమైన అంశం. పాలకుల అధికారం, ప్రభుత్వ ఆదేశాలకు కూడ ప్రజలు కొంత వరకు భయపడుదురు. చాలా మంది చట్టానికి వ్యతిరేకముగా నడుచుకోరు. అలాంటప్పుడు సర్వాధికారి అయిన అతని ఆదేశాలకు భిన్నముగా నడుచుకొనుటకు ధైర్యం ఎక్కడి నుండి వస్తుంది?. వారిలో విశ్వాసం లేదనే కారణం కాకుండా ఇందుకు మరేదైన కారణంను చూపగలరా?. ఇదే ముఖ్య కారణం. మొత్తానికి చెడుల నుండి దూరముండుటకు దేవునిపై విశ్వాసాన్ని పెంచుకోవడం మొదటి మార్గం. దైవ జనులు అనుసరించిన మార్గంను అన్వేషించడం రెండవ మార్గం. కేవలం ఆ ఒక్క మార్గంలోనే అనేక మంది దైవజనులు, సత్పురుషులు ఈ ప్రపంచములో అనుసరించి దైవానుగ్రహమును పొందినారు. ఆ మార్గమును అనుసరించినందు వలన అల్లాహ్ తాలా వారికి ఎలాంటి ప్రతిఫలమును ఇచ్చినాడో మానవుడు తెలుసుకున్నచో ఆ మార్గపు ప్రాముఖ్యత తెలిసివచ్చును. దేవుని వైభవ గుణాల నుండి వెలువడే జ్వాల వలనే మానవుడు చెడు నుండి దూరముండగలడు, ఇదే మొదటి మార్గం. ఆ జ్వాల దుర్మార్గుల శత్రువు. రెండవ జ్వాల దేవుని కరుణామయమైన సుగుణాల ద్వారా లభించును. ఇస్లామియ వాడుకలో గల పవిత్ర ఆత్మ (రుహుల్ ఖుదుస్) అనబడు శక్తి , సామర్థ్యం అల్లాహ్ తాలా వైపు నుండి లభించనంత వరకు ఏమియు సాధించలేము. ఈ శక్తి దేవుని నుండి లభించును. అది లభించగానే హృదయంలో ఒక సంతృప్తి కల్గును. స్వభావంలో పుణ్యముతో పాటు ప్రేమానురాగాలు కూడ ఉధ్బవిస్తాయి. ఫలితముగా ఏ సత్కార్యమును ఇతరులు భారంగా, కష్టముగా ఆచరించుటకు ప్రయత్నించెదరో ఆ సత్కార్యమును వీరు ఎంతో ఆనందముగా ఆచరించుటకు ఉత్సాహం చూపెదరు. మధురమైన వాటిని బాలుడు కూడ ఎంతో ఇష్టముగా ఆరగించినట్లు దేవునితో అనుబంధమును ఏర్పర్చుకున్నప్పుడు దాని ప్రభావం ఆత్మపై పడుతుంది. ఆ తరువాత

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None
మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ

SEELIN® TYRE SAFETY SYSTEM
R. Subba Rao
Telengana Distributor
Mob : 9949412352
9492707352
Prevent Punctures For Tyres with Tubes and Tubeless
RS TRADERS
Office : Flat No G-5, Manikanta Paradise
Dwarakanagar, Boduppi, Rangareddy, Telangana - 500 092
E-mail: seelinhyd@gmail.com website: www.seelin.in

సత్కార్యములు ఒక సుగంధ పరిమాల పానియం వలే, ఎంతో మధురముగా ఉండును. సత్కార్యములలో గల సౌందర్యము అతనికి కనివిందు చేయును. ఫలితముగా అతడు నిర్మొహమాటముగా వాటి వైపు పరుగెత్తును. ఒకవేళ ఏదేని చెడు ఆలోచన వచ్చినచో అతని ఆత్మ కంపిస్తుంది. ఈ విషయాలను మనము పదాలలో పూర్తిగా వర్ణించలేము. ఎందుకనగా ఇవి హృదయ అనుభూతితో ముడిపడి ఉండును. వాటిని ఆస్వాధించడం వలనే వాటి పూర్తి మాధుర్యపు అనుభూతిని పొందవచ్చును. అప్పుడు అతనికి తాజ తాజ కాంతులు లభించును. ఎప్పుడో ఒకసారి దు:ఖం వచ్చినంత మాత్రమున మానవుడు తన అభివృద్ధి ఇది తుది ఘట్టము అని గర్వించకూడదు. అప్పుడప్పుడు దు:ఖం కట్టలు తెంచుకొని వచ్చును. అలా వచ్చిన దు:ఖం తాత్కలికమైనదే. మానవుడు అప్పుడప్పుడు నవలలు చదువుతుంటాడు. వాటిలో బాధకరమైన అంశం వరకు చేరుకోగానే సహజముగా రోధించును. వాస్తవానికి అది ఒక కల్పితమైన, అసత్య కథనం అని కూడ అతనికి తెలుసు. కావున కేవలం దు:ఖించడం, ఏడువడం వలనే అసలైన ఆధ్యాత్మిక మాధుర్యం చేకూరుతుందని భావించినచో నేడు యూరప్ దేశాలకు చెందిన వారి కన్న ఎక్కువగా మరెవరు కూడ ఆధ్యాత్మికత మాధుర్యంను పొందలేరని చెప్పుకోవచ్చును. ఎందుకనగా అక్కడ వేల సంఖ్యలో ఇలాంటి నవలలు ప్రచురిస్తున్నారు, కొన్ని లక్షల మంది, కోట్ల మంది వాటిని చదువి రోదిస్తున్నారు. ”

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 238-240 ఎడిషన్ 1985)

కథలను చదువి ఏడుస్తుంటటారు, కథలు చూస్తు ఏడుస్తుంటారు. మరి కొందరు తమ సంఘటనలను, ఇతరుల సంఘటనలను గూర్చి ఎంతో ఉద్వేగభరితముగా వినిపిస్తుంటారు. అంతమాత్రాన వారిది ఆధ్యాత్మిక ఎదుగుదల అని మనము చెప్పలేము. ఆధ్యాత్మిక ఎదుగుదల కేవలం అన్ని రకాల చెడుల నుండి పూర్తిగా దూరముగా ఉన్నప్పుడు మరియు కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకు సత్కార్యములు చేయుచున్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది.

మరల వారు (అ) సత్కార్యముల విభాగాలను గూర్చి తెల్పుచు మరల ఇట్లనిరి: ముందుగా రెండు కోణాలను ప్రస్తావించిరి, ఒకటి అన్యారాధనను వీడటం, రెండవది సత్కార్యములను ఆచరించడం. వారిట్లనిరి: “ మానవుడు చేయునట్టి సత్కార్యములు రెండు రకాలుగా గలవు. ఒకటి భాధ్యతయుతమైన సత్కార్యము, రెండవది ఉపకార దృక్పథం చేయు సత్కార్యము. భాధ్యతయుతమైన సత్కార్యము అనగా మానవుడు తప్పకుండా నెరవేర్చవలసినవి. ఉదా॥ అప్పు తీర్చడం. లేదా ఒక ఉపకారనికి పరోపకారం చేయడం. ఈ భాధ్యతయుతమైన సత్కార్యములతో పాటు ఒక ఉపకార దృక్పథ సత్కార్యము కూడ గలదు. అనగా ఒకరు చేసిన సత్కార్యమునకు రెట్టింపు సత్కార్యమును చేయడం. ఉదా॥ ఒక వ్యక్తి మనకు ఏదేని ఉపకారం చేసినప్పుడు కేవలం పరోపకారం చేయడమే గాకుండా అతనికి కృతజ్ఞతలు తెల్పుకొనుటకు చేయునటు వంటి సత్కార్యము. దీనినే ఉపకార దృక్పథ సత్కార్యము అందురు. దీని ద్వారా భాధ్యతయుతమైన సత్కార్యములు పూర్తి కావడమే గాకా అవి వాటి పరిపూర్ణతకు చేరుకుంటాయి. ” ఒక హదీసును వివరిస్తూ మరల వారిట్లు తెల్పిరి: “ దైవ జనుల ధార్మిక భాధ్యతలు ఇలాంటి ఉపకార దృక్పథ సత్కార్యముల ద్వారా పూర్తి గావించబడుతాయి. ఉదా॥ జకాత్ చెల్లించడమే గాకుండా వారు ధాన ధర్మాలు కూడ చేస్తారు. ఇలాంటి వారికే అల్లాహ్ తాలా మిత్రుడు అవును. ఈ విషయంపై అల్లాహ్ తాలా ఇలా తెలిపెను. ఇలాంటి వారితో స్నేహం ఎంతగా ఏర్పడుతందనగా, నేను వారి చేతులుగా మారుతాను, వారి కాళ్ళలగా మారుతాను, వారి నాలుకల మారుతాను, ఫలితముగా వారు మాట్లాడుతుంటారు.”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 13-14 ప్రచురణ 1985)

మానవుడు విశ్వాసంలో ఎదిగినప్పుడు, అల్లాహ్ తాలాపై నమ్మకంను పెంచుకున్నప్పుడు, కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కోసమే సత్కార్యములు చేయుచున్నప్పుడు అతనికి అల్లాహ్ తాలా మిక్కిలి సత్కార్యములు చేయు భాగ్యమును కల్పించును. అందుకు తగిన సదుపాయాలను కల్పించును. ఈ విషయమును గూర్చి వారిట్లు తెల్పిరి: “ ఇస్లాం ధర్మం కోసం అల్లాహ్ తాలా ఏర్పాటు చేసిన సిద్ధాంతం ఏమనగా, ఒక పుణ్య కార్యము చేసినప్పుడు మరోక పుణ్యకార్యమునకు ప్రేరణ కల్గును. తజ్కిరతుల్ అవ్లియాలో నేను చదివినట్లు నాకు భాగా గుర్తున్న విషయం ఏమిటనగా, నిప్పును ఆరాధించే 90 సంవత్సారాలకు చెందిన ఒక వృద్ధుడు , భారి వర్షంలో తన భవంతిపై పక్షులకు గింజలు వేయుచుండెను. ( కొన్ని రోజుల వరుసగా భారి వర్షాలు కురువడం వలన పశు పక్షాదులకు తన ఇంటి మొదటి అంతస్తు ప్రాంగణంలో గింజలు వేయుచుండెను. ) ఆ దృశ్యంను చూసిన ఒక అనుభవజ్ఞుడు (బహుశా అతని సమీపంలోనే అనుభవం గల ఒక ముస్లిం వ్యక్తి ఉండవచ్చును) ఓ తాతా నీవు ఏమి చేస్తున్నావు అని అడిగెను, అందుకు అ వృద్ధుడు గత ఆరు, ఏడు రోజుల నుండి వరసగా వర్షం కురుస్తున్నందున నేను చిలుకలకు, పిచుకలకు గింజాలు వేస్తున్నాను అని సమాధానం ఇచ్చెను. అందుకు ఆ అనుభవశాలి నీవు వృధా ప్రాయసం చేస్తున్నావు. నీవు అవిశ్వాసుడవు, నీకు ప్రతిఫలం ఎందుకు దక్కుతుంది అని హేళన చేసెను. అందుకు ఆ వృద్ధుడు నాకు తప్పకుండా ప్రతిపలం లభించునని నమ్మకంను వెల్లడించెను. మరల ఆ అనుభవశాలి ఇట్లు తెలిపెను, నేను హజ్ యాత్రకు వెళ్ళాను, అక్కడ ఆ వృద్ధుడు ప్రదక్షణలు చేయడంను నేను చూశాను. అతనిని చూసి నేను ఆశ్చర్యమునకు లోనైతిని, వాస్తవము తెలుసుకొనుటకు నేను అతని వద్దకు చేరగా నన్ను చూడడంతో అతడు నా కన్న ముందుగా


**Fazal Homeo Clinic**
Dr.K.Mahboob Saheb Cell: 9849243948
M.Sc.D.H.Sc,L.L.B.
CONSULTANT HOMEOPATH
Cpecialist in the Treatment of Chronic Diseases,
Kidney Stones, Fits, Mental Diseases.
20-2-624/K, Maruthi Nagar, Korlagunta, TIRUPATI



## హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యమునకు ఒక గొప్ప నిదర్శనము

وَلَوْ تَقَوَّلَ عَلَيْنَا بَعْضَ الْأَقَاوِيلِ ۔ لَأَخَذْنَا مِنْهُ بِالْيَمِينِ ۔ ثُمَّ لَقَطَعْنَا مِنْهُ الْوَتِينَ ۔

అనగా కొన్ని విషయములను అతడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) మా వైపు అంటగట్టి యుండినచో మేమతినిని తప్పక కుడి చేతితో బంధించువారము. తరువాత నిశ్చయముగా మేము అతని మెడనరమును కోసివేయువారము. (అల్‌హాఖ్ఖహ్:45-47)

అహ్మదియ్య జమాఅత్ వ్యవస్థాపకులైన హజ్రత్ అఖ్దస్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మహ్దీ మాహూద్ అలైహిస్సలాం ఇస్లాం సత్యము, ఆహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో తన ఆధ్యాత్మిక బంధము గురించి అనేక సార్లు అల్లాహ్ తఆలా ప్రమాణము చేయుచు నేను అల్లాహ్ తఆలా తరపున అవతరించితినని చెప్పినారు. ఇటువంటి ఎన్నో ఉపదేశములను సమకూర్చి ఒక పుస్తకము

**“అల్లాహ్ ప్రమాణము”**

పేరిట ప్రచురించబడినది. ఈ పుస్తకమును పొందుటకు ఔత్సాహికులు క్రింది చిరునామా/ఇ మెయిల్ ద్వారా సంప్రదించి ఉచితముగా పొందగలరు.

email: javidashu123@gmail.com
Mobile:98663 58609,75693 58609
Postal Address: Muhammad Javed Ahmad
H.No. 3-4-772, Opp: C.C.Shroff Hospital
BARKATPURA, KACHIGUDA, 500 027

నన్ను పలుకరిస్తూ నేను వేసిన గింజలు వృధా అయినాయా? లేక వాటి ప్రతిఫలము దక్కినదా? అని ప్రశ్నించెను. ఈ రోజు నేను ఇస్లాంను స్వీకరించి హజ్ యాత్రకు వచ్చుటకు కారణం నేను వేసిన గింజలకు అల్లాహ్ తాలా ప్రతిపలము ఇవ్వడమే. అల్లాహ్‌తాలా ఈ విధముగా కూడ అనుగ్రహించును." మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: "అల్లాహ్ తాలా ఒక అవిశ్వాసుని ప్రతిఫలంను వృధా చేయనప్పుడు ఒక ముసల్మాను ప్రతిఫలంను ఏ విధముగా వృదా చేయగలడు." మరల వారిట్లు తెల్పిరి: "ఒక సహాబీ (అనుచరుని) కి చెందిన ఒక సంఘటన నాకు గుర్తుకు వచ్చింది. వారు (ఆ అనుచరుడు) ఇట్లనెను. ఓ ప్రవక్త ! సల్లల్లాహు అలైహి వసల్లం నేను ఇస్లాంను స్వీకరించని కాలంలో ఎన్నో దాన ధర్మాలు చేశాను, నాకు వాటి ప్రతిఫలం లభిస్తుందా? అని ప్రశ్నించెను. అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ దాన ధర్మాలే నీవు ఇస్లాంను స్వీకరించుటకు దోహదపడ్డాయని సమాధానం ఇచ్చిరి."

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 74-75, ప్రచురణ 1985)

ధర్మ బద్ధమైన వాటిని హద్దులు దాటి వాడకుండ ఉండుట కూడ పుణ్యమే అనబడుతుందనే విషయాన్ని ప్రస్తావిస్తూ మరల వారు (అ) ఇట్లనిరి: "ధర్మబద్ధమైన ప్రాపంచిక అభిరుచులను, ఆనంధములను కూడ హద్దులు దాటి వాడకపోవడం కూడ పుణ్యమనబడును. ఉదా॥ అన్నపానియాలను అల్లాహ్ తాలా నిషేదించలేదు. కాని ఒకవ్యక్తి అదే పనిగా రాత్రింభవళ్ళు అన్నపానియాలను సేకరిస్తూ నేను ధార్మిక ప్రగతికి కృషి చేయుచున్నాను అని తెల్పినచో ఎలా ఉండును. వాస్తవానికి ఈ ప్రాపంచిక అభిరుచులలో అల్లాహ్ తాలా మానవ అంతర్గత శక్తులు బలహీన పడకుండ ఉండుటకు ఏర్పాటు చేసెను. దీని ఉదా॥ ఎలా ఉ ఒడుననగా గుర్రం బండిపై ప్రయాణం చేస్తున్నప్పుడు ఆ గుర్రం ఏడు, ఎనమిది కిలో మీటర్ల దూరం ప్రయాణం చేయగానే దాని అలసట వలన వచ్చిన బలహీనతను దూరం చేయుటకు ఆ గుర్రపు బండిని కొంత సేపు ప్రక్కకు నిలుపి దానికి దాన తినిపించెదరు. ఫలితముగా అది గత అలసటను దూరం చేసుకొని మరల క్రొత్త శక్తిని పొందును. ప్రవక్తలు కూడ ఈ ప్రపంచంలో ఇలాంటి అభిరుచినే ఆస్వాధించారు. ( ప్రవక్తలు కూడ అన్నపానియాలు సేకరిస్తారు, ఇలాంటి ప్రాపంచిక మాధ్యమాల ద్వారా కూడ వారు అభిరుచిని పొందుతారు. వారికి ప్రశాంత లభిస్తుంది, వివాహం చేసుకుంటారు, వారికి సంతానం కల్గుతుంది, అహార పదార్థాలు, ప్రాపంచిక వస్తువుల ద్వారా ప్రవక్తలు కూడ ప్రయోజనం పొందుతారు. ప్రవక్తలు ఈ విధముగా ప్రాపంచిక ప్రయోజనం పొందుతారు. ) ఎందుకనగా ప్రపంచిక సంస్కరణ అనే ఒక మహత్తర కార్యక్రమము వారి బాధ్యతగా ఉండును. ఒకవేళ అల్లాహ్ తాలా అనుగ్రహం వారినికి తోడుగా లేనిచో వారు తమ కార్యములో సఫలీకృతులు కాలేరు."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 374-375)

ఏ విధముగానైతే ఒక గుర్రపు బండి వాడు కొంత దూరం ప్రయాణం చేసిన తరువాత తన గుర్రాన్ని ఉత్సాహంగా ఉంచుకొనుటకు దాన తినిపించునో అదే విధముగా ప్రాపంచిక సంస్కరణ కొరకు ప్రవక్తలు కూడ అన్నపానియాలను సేకరిస్తుంటారు.

ఒకసారి ఒకరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపై ఒక విమర్శ చేసిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్‌తో ఆ వ్యక్తి మిర్జా గారు అనగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పలావ్ అన్నమును కూడ భుజిస్తారని విన్నాము. అని ప్రశ్నించిరి. అందుకు ఖలీఫతుల్ మసీహ్ అవ్వల్ (ర) గారు రుచికరమైన ఆహారమును సందేశహరులు భుజించకూడదని పవిత్ర ఖుర్‌ఆన్ మరియు అహదీస్‌లలో నేను ఎక్కడ చూడలేదు, చదవలేదు అని సమాధానం ఇచ్చిరి. (సేకరణ: రిజిస్టర్ రివాయాతే సహాబా, సంపుటి 5, పుట 48. ఉల్లేకులు హజ్రత్ నిజామొద్దీన్ టైలర్ గారు ) భుజించినచో ఏమి అవుతుంది. ఇలాంటి ఆరోపణలు చేయు ప్రజలు కూడ ఉంటారు. రుచి లేని భోజనంను భుజించిటయే ధర్మకర్తల చిహ్నముగా కొందరు భావించెదరు. వాస్తవానికి వారి ఆలోచన విధానం తప్పు. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఆదర్శవంతమైన జీవితమునే మనము అనుసరించాలి. వారు (స) ఒక అనుచరుడికి ఈ విధముగా సెలవిచ్చిరి. నేను రుచికరమైన భోజనమును భుజించెదను. నేను మంచి దుస్తువులను ధరిస్తాను. నేను వివాహములు కూడ చేసుకున్నాను. నాకు సంతానం కూడ గలదు, నేను నిద్రించుతాను, నేను ప్రార్థన కూడ చేస్తాను. నా అదర్శమును మీరు పాటించవలెను.

(తఫ్సీర్ దుర్రే మన్సూర్, సంపుటి 3, పుట 131, తఫ్సీర్ సూరహ్ మాయిదా 78-88)

మొత్తానికి మరల హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: "ప్రవక్తలు ప్రాపంచిక వ్యవహారములో లీనము కారు, లీనమగుట ఒక విషం లాంటిది. ఒక దుర్మార్గుడు తనకు ఇష్టం వచ్చిన పనిని చేయును, తనకు ఇష్టం వచ్చి భోజనంను ఆరగించును. ఆ విధముగా ఒక సంస్కార వంతుడు చేసినచో అతనిపై దైవ మార్గములు తెరుచుకోవు. దైవ మార్గంలో అడుగు వేయు వారు తప్పకుండా దైవాన్ని పొందుతారు. ఈ విషయాన్ని అల్లాహ్ తాలా ఈ విధముగా తెలిపెను. **ఈ దులూ హువ అక్రబు లిత్తఖ్వా** (మాఇదా: 9) విలాసవంతమైన జీవితం మరియు అన్న పానియాల సేకరణలో హద్దులు పాటించడం కూడ నిష్టాపరతయే అవుతుంది. పాపము అనగా కేవలం మానవుడు వ్యభిచారం లేదా దొంగతనం చేయడమే కాదు, ధర్మ బద్ధమైన వాటిని వాటి హద్దులను దాటి ఉపయోగించడం కూడ పాపమే అవుతుంది."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 375, ప్రచురణ 1985)

ధర్మబద్ధమైన వాటిని వాటి హద్దులో ఉపయోగించుట కూడ పుణ్యకార్యము, ధర్మానిష్టాపరతయే అనబడుతుంది. అధికారులతో మనము ఏ విధముగా సత్ప్రవర్తనతో మెలుగాలి?, సమీప బంధువులతో ఏ విధముగా నడుచుకున్నచో అది పుణ్యమవుతుంది అనే అంశంను తమ బోధనల ఆధారముగా ప్రస్తావించుతూ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లు తెల్పిరి: "మా ఉపదేశమేమనగా, అందరితో సత్ప్రవర్తనతో వ్యవహరించుము. అధికారుల పట్ల స్వచ్ఛమైన విధేయతను కనబర్చాలి. ఎందుకనగా వారు మన రక్షణ చర్యలు చెపట్టెదరు. మన ప్రాణాలు, మన ధనం వారి వలన క్షేమంగా ఉన్నాయి. బంధువు మిత్రులతో కూడ మర్యాదగా వ్యవహరించాలి. ఎందుకనగా మనపై వారి హక్కులు





కూడ గలవు. కాని నిష్కాపరులు కాని వారి వెనుక, దురాచారములకు అలవాటు పడిన వారి వెనుక, అన్యారాధన చేయు వారి వెనుక, మన జమాఅత్‌ను వ్యతిరేకించు వారి వెనుక నమాజ్ సలుపకూడదు. కాని వారి పట్ల మర్యాదగా వ్యవహరించాలి. నా సిద్ధాంతమేమనగా, ప్రతి ఒక్కరితో మర్యాదగా వ్యవహరించుము. ఈ ప్రపంచములో ఇతరులకు ఏ మంచి పని చేయని వారు పరలోకములో ఏ విధముగా ప్రతిఫలంను ఆశించగలరు?, అందుకే అందరి మంచిని కోరుకోవలెను. కాని ధార్మిక విషయాలలో వారిని అనుసరించకూడదు. ఒక వైద్యుడు ఏ విధముగానైతే ఒక రోగికి అతడు హైందవుడైనను, క్రైస్తవుడైనను, మరేవరైనను అతని జబ్బును గుర్తించి వైద్యం చేయునో అదే విధముగా మంచి చేయుటకు ఈ విధానాన్ని అనుసరించవలెను. ఒకవేళ ఎవరైన దేవుని ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో అవిశ్వాసులు హతమార్చబడ్డారు కాదా? అని ప్రశ్నించినచో అందుకు నా సమాధానం ఏమనగా వారు తమ దుష్టత్వంలో, దుష్కర్మలలో హద్దులు దాటి ముసల్మానులను హత్య చేసినందున వారు శిక్షింపబడ్డారు. వారికి పడిన శిక్ష వారు చేసిన నేరానికి ప్రతిఫలం. కాని కేవలం తిరస్కరించినచో ఆపై ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడనిచో, ఏ విషయంలో హద్దులు మీరనిచో వారు ఈ ప్రపంచములో శిక్షింపబడే వారుకాదు. ”

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 319-320. ఏడిషన్ 1985)

పుణ్యమును ఎంత వరకు విస్తరిపంచేయవలను అనే అంశంను గూర్చి తెల్పుచూ మరల వారిట్లు తెల్పిరి: “నా దృష్టిలో సానుభూతి పరిధి చాలా విశాలమైనదని గుర్తుంచుకోవాలి. ఏ జాతి వారిని, ఏ వ్యక్తిని దూరముంచ కూడదు. మీ సానుభూతిని కేవలం ముస్లిముల వరకే పరిమితం చేయమని నేను ఈ కాలపు మూర్ఖుల వలే మీకు బోధించడం లేదు. మీరు దేవుని సమస్త ప్రాణులతో వారు హైందవులైనను, ముస్లింలైనను మరేవరైనను అందరి పట్ల సానుభూతి చూపుము. తమ సానుభూతిని కేవలం తమ జాతి ప్రజల వరకు పరిమితం చేయు వారిని నేను ఇష్టపడను. వారిలో కొందరు చిత్రవిచిత్రమైన ఆలోచనలను కూడ కల్గి ఉంటారు. మరి కొందరైతే తేనే కుండలో చేయి పెట్టి ఆ తరువాత ఆ చేతిని నువ్వుల గల కుండలో పెట్టగా ఎన్ని నువ్వులు చేతికి అంటుకొనునో అంత మేరకు ప్రజలను మోసం చేయవచ్చును, ప్రజలకు అన్యాయం చేయవచ్చునని భావించువారు కూడ గలరు. ఇలాంటి వారి ఆలోచనలు చాలా పెద్ద నష్టాన్ని కల్గించాయి. అంతేగాకా వారి ఆ ఆచరణలు వారిని క్రూరులుగా, మానవత్వం లేని వారిగా మార్చినవి. కాని నేను మాత్రం మీకు మీ సానుభూతిని తమ జాతి వరకే పరిమితం చేయకూడదని పదే పదే తెల్పుచున్నాను. సానుభూతిని గూర్చి అల్లాహ్ తాలా బోధించిన బోధనలను అనుసరించుము. **ఇన్నల్లాహ్ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితాఇజిల్ ఖుర్‌బా** (అన్నహల్: 91). అనగా పుణ్యకార్యము తలపెట్టునప్పుడు మీరు మెదట న్యాయమును పాటించుము. మీతో మంచిగా వ్యవహరించిన వారితో మీరు కూడ మంచిగా వ్యవహరించుము. రెండవ దశ ఏమనగా, అంతకు మించి మీరు అతనితో వ్యవహరించుము. ఇది ఉపకారము అనబడును. ఉపకార దశ న్యాయమును మించినది. ఇదొక గొప్ప పుణ్యము. కాని ఉపకారం చేసినవాడు ఏదో ఒక రోజు వ్రేలు ఎత్తి చూపవచ్చును. వీటి అన్నింటిని దాటి ఒక దశ గలదు. అందుకే మానవుడు స్వంత ప్రేమను తలపించునట్లుగా ఉపకారము చేయవలెను. ఇందులో ఎవరికి కూడ వ్రేలు ఎత్తి చూపే అవకాశం ఉ ండదు. ఉదా॥ తల్లి తన శిశువును సంరక్షించినట్లుగా, సహజ స్థాయి వరకు పుణ్యమును చేర్చవలెను. ఆ సంరక్షణలో తల్లి ఏనాడు ప్రతిఫలంను ఆశించదు. ఆ సంరక్షణ కోసం తల్లి తన విశ్రాంతిని, సు:ఖాన్ని అన్నింటిని త్యాగము చేస్తుంది. ఒకవేళ ఏ చక్రవర్తి అయినా మీ పిల్లలకు పాలు త్రాపించకండి, ఒకవేళ వారు ఆకలితో మరణించినను మీకు ఎలాంటి శిక్ష విధించమని ఆదేశించినచో తల్లులు ఆ ఆదేశమును పాటించెదరా?. ఆ ఆదేశమును ఆచరించగలదా?, అలా ఎన్నడు చేయలేదు. పైగా ఈ చక్రవర్తి ఇలాంటి ఆదేశమును ఎందుకు ఇచ్చాడు అని తన మనస్సులో ఆ చక్రవర్తిని తిట్టుకొంటుంది. అందుకు సహజ స్థాయి వరకు పుణ్యమును చేర్చవలెను. ఎందుకనగా ఒక వస్తువు పెరుగుచూ పెరుగుచూ అభివృద్ధి చెందినచో అది పరిపూర్ణమగును.”

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 282-283, ఎడిషన్ 1985)

పుణ్యకార్యములు ఎలా ఉండవలెననగా హృదయంలో ఎల్లప్పుడు పుణ్యకార్యపు ఆలోచనలే కలుగవలెను. ఈ విషయమును గూర్చి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పిరి: “ సహజమైన ఉత్సాహంతో చూపు మానవ సానుభూతి **ఈఇత ఇజిల్ ఖుర్‌బా** అనబడుతుంది. ఈ క్రమ పద్ధతిలో గల దైవ ఉద్దేశం ఏమనగా, మీరు పూర్తిగా సత్కార్యులు కాదలచినచో తమ పుణ్యమును **ఈఇత ఇజిల్ ఖుర్‌బా** స్థాయికి పెంచుకోవలెను. అనగా సహజంగానే ఒక వస్తువు అభివృద్ధి చెందుతూ తన కేంద్రమునకు చేరునంత వరకు అది సంపూర్ణతను పొందలేదు. ”

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 283, ఎడిషన్ 1985).

మరల ఇట్లనిరి: “ అల్లాహ్ తాలా పుణ్యకార్యమును అధికముగా ఇష్టపడును. తన ప్రాణుల పట్ల సానుభూతి చూపవలెనని అతడు ఆశిస్తున్నాడు. ఒకవేళ అతడు చెడును ఇష్టపడినచో అతడు చెడును చేయమని ప్రేరేపించును. కాని అల్లాహ్ తాలా ఉనికి ఎంతో పవిత్రమైనది. (అతడు చాలా పవిత్రుడు, వైభవోపేతుడు).

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 284, ఎడిషన్ 1985).

అల్లాహ్ తాలా ప్రీతి కొరకు మనము పుణ్యకార్యములను చేయువారమగుటకు అల్లాహ్ తాలా మనందిరిన అనుగ్రహించుగాకా! అల్లాహ్ తాలా మన కొరకు విధించిన ఫస్తబికుల్ ఖైరాత్ లక్ష్యమును చేరువారమగుదుము గాకా!. (ఆమీన్).

నమాజ్‌ల తరువాత నేను కొన్ని పరోక్ష జనాజ నమాజ్‌లను చదువించెదను. వారిలో మొదటి జనాజ ముబల్లిఫ్‌గా సేవలందిస్తున్న గౌ॥ హామిద్ మఖ్సూద్ ఆతిఫ్ తండ్రి ప్రొఫేసర్ గౌ॥ మస్ఊద్ అహ్మద్ ఆతిఫ్ గారిది. వీరు అక్టోబర్ 22వ తేదిన మూత్ర పిండాలు చెడిపోవడం వలన 48 సంవత్సరాల వయస్సులో తాహిర్ హార్ట్ ఇన్‌స్టిట్యూట్ లో పరమపదించిరి. **ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.** వీరు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు హజ్రత్ అబ్దుర్రహీం దర్ద్ గారి కుమార్తే కొడుకు. వీరి తండ్రి గౌ॥ మస్ఊద్ అహ్మద్ ఆతిఫ్ గారికి 1955 నుండి 1986 వరకు తాలిముల్ ఇస్లాం కాలేజ్‌లో ఫిజిక్స్ బోధించే అవకాశం లభించినది. మఖ్సూద్ ఆతిఫ్ గారు తమ బాల్యపు విద్యాభ్యాసం రబ్వాలో పూర్తి చేసిరి. ఆ తరువాత తమ జీవితమును అంకితం చేసి జామిఆ అహ్మదియ్యలో చేరిరి. 1991లో వీరు షాహిద్ డిగ్రి పూర్తి చేసిరి. గతంలో వీరికి సైన్యంలో చేరాలనే కుతూహలం ఉండేది. కాని ఒక స్వప్నం కారణముగా వారు తన కాలేజి విద్యాభ్యాసంను వదిలి వేసి జామియాలో చేరిరి. అక్కడి నుండి వారు షాహిద్ డిగ్రి పూర్తి చేసి ముబల్లిఫ్‌గా ప్రచార మైదానంలోకి వచ్చిరి. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వారికి తన భార్యతో పాటు ఇద్దరు కుమార్తేలు, ఒక కుమారుడు ఉన్నారు. ముగ్గురు పిల్లలు విద్యాభ్యాసంను కొనసాగిస్తున్నారు. వారి కుమారుడు మదర్సతుల్ హిఫ్జ్‌లో పవిత్ర ఖుర్‌ఆన్‌ను కంఠస్తం చేస్తున్నాడు.

మఖ్సూద్ ఆతిఫ్ గారు 1991లో జామిఆ నుండి బయటకు వచ్చిన పిదప పాకిస్తాన్‌లోని అనేక పట్టణాలలో వారిని నియమించడం జరిగింది. ఆ తరువాత ఫ్రెంచ్ భాష నేర్చుకోవడం కోసం వారు

ఇస్లామాబాద్‌లోని నమల్ విశ్వ విద్యాలయంలో ప్రవేశం పొందారు. ఆ తరువాత 1997లో వారిని ఆయివరి కోస్ట్‌లో ముబల్లిఘ్‌గా నియమించిరి. 2002 వరకు వారు అక్కడ సేవలందించిరి. ఆ తరువాత వారు బ్రుకీనాఫాసుకు బదిలి కాగా 2016 వరకు అక్కడ కూడ సేవలందించిరి. ఆ తరువాత మూత్రపిండాలు చెడిపోవడం వలన వారిని తిరిగి పాకిస్తాన్‌కు బదిలి చేసిరి. వారి శ్రీమతి వారిని గూర్చి ఇలా వ్రాసింది. నేను ఆయివరి కోస్ట్‌కు వెళ్లినప్పుడు అక్కడి వారితో సంభాషించుటకు, వారితో సంప్రదింపులు కొనసాగించుటకు నాకు ఎంతో కష్టపడి ఫ్రెంచ్ భాషను నేర్పించిరి. ఫలితముగా మహిళలకు శిక్షణ నిచ్చుటలో ఎంతో సౌకర్యం కల్గింది. వారి మిత్రులు, వారి గూర్చి వ్రాసిన వారందరు వారిది నవ్వు ముఖము అని, సరదాగా ఉండేవారని, తెలివి గలవారని, చమత్కారులని, పెద్దలను, వారి మిత్రులను గౌరవించేవారని, వారిలో వినయ, విధేయత చాలా ఉన్నదని, నిస్వార్థ జీవి అని వ్రాసినారు. అల్లాహ్ తాలా వారి స్థాయిని పెంచుగాకా!, వారి పిల్లలకు సహనంను పాటించు భాగ్యమును, వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్గించు గాకా!, (ఆమీన్).

రెండవ జనాజ నమాజ్ తంజానియా అధ్యక్షులైన గౌ॥ అలి సయీది మూసా గారిది. వీరు సెప్టెంబర్ 30న 67 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. **ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.** వీరు తంజానియా దేశంలోని చిటాండిలో 1950లో జన్మించిరి. 1980లో దారుస్సలాం విశ్వవిద్యాలయంలో ప్రవేశం పొందిరి. ఆర్థిక శాస్త్రంలో బి.ఏ డిగ్రి ఉత్తీర్ణులైనారు. 1980వ సంవత్సరంలోనే అగ్రికల్చర్‌లో కూడ డిగ్రి పట్టా పొందిరి. వివిధ ప్రభుత్వ రంగాలలో వారు ఉధ్యోగములు చేసిరి. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మహుల్లాహ్ తాలా వీరిని పవిత్ర ఖుర్‌ఆన్‌ను యాఓ భాషలో అనువాదం చేయమని సూచించిరి. కాని వారి ప్రభుత్వ భాధ్యతల వలన, ఇతర భాధ్యతల వలన వారు చాలా ఆలస్యం చేసిరి. అందుకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబే రహ్మహుల్లాహ్ తాలా వారితో మీరు చేయుచున్న అనువాద విధానమును చూసినచో 30 సంవత్సారాలకు పూర్తి అవుతుందని ఎంతో ఆవేధనను వ్యక్తపర్చిరి. మొత్తానికి హుజూర్ గారి ఆవేధనను చూసిన వీరు ఎంతో ఉద్వేగంనకు లోనై అతి త్వరలో పవిత్ర ఖుర్‌ఆన్ అనువాదమును పూర్తి చేయాలని నిశ్చయించుకొనిరి. చివరికి వీరు తమ పనులన్నింటిని వదిలి వేసి 5 సంవత్సరాలలో అనువాదమును పూర్తి చేసిరి. ఆ తరువాత వారు 2006లో తంజానియా దేశ అధ్యక్షులైనారు. అదే విధముగా వీరి ఆధినంలో బ్రోండ్వి, మోజుముబీఖ్, మాలావి జమాఅత్‌లు కూడ ఉండేవి. వారి అధ్యక్ష కాలంలోనే జమాఅత్ అక్కడ ఒక సేకండరి పాఠశాలను ఏర్పాటు చేసింది. అక్కడి జమాఅత్ చాలా పెద్ద మొత్తంలో భూమిని కొనుగోలు చేసింది. ఎంతో నమ్రత గలవారు, స్వచ్ఛత గలవారు, విధేయులు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానంను కల్గి ఉన్నవారు. వారి భార్యతో పాటు వారు తమ గుర్తుగా ముగ్గురు కుమార్తేలను, ముగ్గురు కుమారులను వదిలి వెళ్ళిరి. అల్లాహ్ తాలా వారందరికి కూడ వారి సత్కార్యములను కొనసాగించు భాగ్యమును కల్పించు గాకా!, వారి స్థాయిని పెంచుగాకా!. (ఆమీన్).

మూడవ జనాజ నమాజ్ గౌ॥ నుస్రత్ భేగం సాధికా గారిది. వీరు గ్రోమోకాం, రబ్వాకు చెందిన వారు . వీరు అక్టోబర్ 16, 17 వ తేదిలలో మధ్య రాత్రి తాహిర్ హర్ట్ ఇన్‌స్ట్యూట్‌లో పరమపదించిరి. **ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్.** వీరు మన అరబి డెస్క్‌కు చెందిన మోమిన్ తాహిర్ గారి తల్లి గారు. వారి విశిష్ట లక్షణాలలో ప్రత్యేక లక్షణం వారు ఏకేశ్వరారధనకే అంకితమైనారు. అన్యారాధన, దురాచారములను పూర్తిగా ద్వేషించేవారు. నమ్మకం, పేదలకు సహాయం చేయడం, తమ పుణ్యాకార్యములను దాచుకోవడం, ఎంతో వినయ, విధేయత గలవారు. వీరి తాత గారు హజ్రత్ మియాం అతాఉల్లాహ్ గారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి అనుచరులు. మౌలాన బురహానొద్దిన్ గారి ప్రచారం వలన వీరు ఖాదియాన్‌కు చేరుకొని బైఅత్ చేసిరి. పవిత్ర ఖుర్‌ఆన్‌ను వీరు ఎంతో ఆసక్తితో ఇతరులకు నేర్పించెవారు. తప్పులను సరి దిద్దుటలో చాలా ఆసక్తి చూపేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సలిస్ రహ్మఉల్లాహ్ పెద్ద వయస్కుల వారిని కూడ పవిత్ర ఖుర్‌ఆన్ నేర్చుకోవాలని ఒక కార్యక్రమము చేపట్టినప్పుడు 70, 70 సంవత్సారల వయస్సు గల వారు కూడ వారి వద్దకు వచ్చి పవిత్ర ఖుర్‌ఆన్ నేర్చుకొనిరి. మరి కొందరు అనువాదమును చదవడంను కూడ నేర్చుకున్నారు. అహ్మదియేతర మహిళలు, బాలికలు కూడ వీరి వద్ద పవిత్ర ఖుర్‌ఆన్ నేర్చుకునే వారు. అనేక మంది బాలికలు లజ్నా ఇమాఅల్లాహ్ పాఠ్యంశాన్ని నేర్చుకుంటు వ్రాయడం కూడ నేర్చుకున్నారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకాల పఠనం వీరి దినచర్యగా ఉండేది. చాలా నజాలు (ఉర్దు పద్యాలు) గుర్తుచేసిరి. దుర్రే సమీన్, దుర్రే అదన్, కలామే మహమూద్‌కు చెందిన అనేక నజముల పంక్తులు వీరికి బాగా గుర్తుండేవి. వీరి కుమారుడు ఇలా వ్రాసెను. మహమూద్‌కి ఆమీన్ అనే పద్యమును ఎంతో తపనతో పదే పదే చదువేవారు. కన్నీలు కార్చేవారు. దురాచారాలకు వ్యతిరేకముగా వీరి గ్రామములో వీరు ఎంతో కృషి చేసారు. బలహీన విశ్వాసం గల మహిళలలో గల దురాచారములను దూరం చేయుటకు చాలా పెద్ద ఎత్తున కృషి చేసి వారిలో మార్పును తీసుకవచ్చినది. వారిని స్వచ్ఛమైన విశ్వాసులుగా మార్చిరి. ఎంతో భక్తితో నమాజ్‌లు సల్పేవారు. పవిత్ర ఖుర్‌ఆన్ పఠణంను క్రమం తప్పకుండా చేసెవారు. వీరు వసియ్యత్ కూడ చేసిరి. వీరికి 6 గురు కుమారులు కాగా వారిలో నలుగురు తమ జీవితంను అంకితం చేసిరి. వారిలో ఒకరు నేను తెల్పినట్లుగా మోమిన్ గారు. మిగితా వారు కూడ జమాఅత్‌కు సేవలు అందిస్తున్నారు. అల్లాహ్ తాలా వీరి స్థాయిని కూడ పెంచును గాకా!, వీరి సంతానానికి, వీరి బంధువు మిత్రులందరికి వీరి అడుగుజాడలో నడిచే భాగ్యమును కల్గించు గాకా!. (ఆమీన్).

**పుణ్యము కొరకు ఒకరినొకరు ప్రేరేపించుకొనుట :-ఆన్**

హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గృహములో సదా ప్రార్థన స్తిరత కొరకు శ్రద్ధ యుండేది, వారిట్లనువారు. ఒకరినొకరు ప్రార్థన, ఆరాదన కొరకు నిద్ర నుండి మేల్కొలుపు బార్య బర్తలు చాలా అదృష్టవంతులు, ఒకరు మేల్కొనినచో మరొకరు నీరు చల్లి మేల్కొలుపుదురు. (ఇబ్నె మాజ) తమ కుటుంబ సభ్యులతో ఆన్ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వ్యవహారమిట్లుండును, హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు తెలిపిరి, రాత్రి తహజ్జుద్ ప్రార్థన కొరకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం మేల్కొనేవారు, ఫజర్ ప్రార్థన కొరకు సమయముండగా నన్ను మేల్కొలిపి నీవు కూడ రెండు రకాతులు చదువమనేవారు, **(బుఖారి)**

**123వ జల్సా సాలాన ఖాదియాన్**

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ 123వ జల్సా సాలాన ఖాదియాన్ కొరకు **29, 30, 31 డిసెంబర్ 2017 ( శుక్ర, శని, ఆది వారాలు)** తేదీలను నిర్ధారించిరి, కావునా జమాఅత్ సోదరులు నేటి నుండే ప్రార్థనలు చేయుచు ఈ శుభకరమైన జల్సాలలో పాల్గొనుటకు ప్రయత్నించవలెను. అల్లాహ్ తాలా మనందరికి ఈ ధార్మిక సమావేశము నుండి లాభము ఘడించుటకు భాగ్యము కల్గించు గాకా! ఈ జల్సా అన్ని విధాల సాఫల్యము పొందుటకు, సజ్జనులు మార్గదర్శనము పొందుటకు ప్రార్థనలు చేయగలరు. జజాకుముల్లాహ్. ( **నాజిర్ ఇస్లాహ్ వ ఇర్షాద్, ఖాదియాన్**)

(2 వ పేజి తరువాత చదువుము.)

ఆహ్వాన కార్య ప్రయాసను అంచనా వేయుట సాధ్యము కాదు. వారి ప్రతి అణువులోనూ ప్రచారము ఉత్సాహము కలదు. ఇది వారి ప్రతి అక్షర, జీవిత ప్రతి అణువులోను కన్పించును.

వారి (అ) పెద్ద కుమారుడు మీర్జా సుల్తాన్ అహ్మద్ ఇట్లు పేర్కొనిరి : "హజ్రత్ (అ)కు బహు దైవారాధనకు వ్యతిరేకంగా గల ఉత్సాహాన్ని ఒకవైపు మరియు ప్రపంచమంతటి ఉత్సాహాన్ని ఒకవైపు ఉంచి తూకము వేసినచో హజ్రత్ (అ.స) గారి ఉత్సాహమే హెచ్చుగా ఉండును.

(తారీఖే అహ్మదియ్యత్ సంపుటి 1, పుట 114, 115)

మరోచోట ఆవేదనతో హుజూర్ (అ) ఇలా తెలిపిరి : "మా వశమునున్నచో అల్లాహ్ సత్య ధర్మాన్ని వ్యాపింపజేయుటకై ఫకీరుల వలె ప్రతీ ఇల్లు తిరిగి ప్రపంచంలో వ్యాపించిన, వినాశనకర బహు దైవారాధన, అవిశ్వాసం నుండి ప్రజలను రక్షించెదము. అల్లాహ్ తాలా నాకు ఆంగ్ల భాషనే నేర్పినచో నేను స్వయంగా వెళ్ళి ప్రచారం చేస్తూ దానిలోనే జీవితాంతం నిమగ్నమగుదును"

(మల్ఫుజాత్ సంపుటి 3, పుట 291, 292)

నా ఉపన్యాసపు ప్రారంభంలో పఠించిన ఆయత్ వెలుగులో సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) పవిత్ర జీవితాన్ని పరిశీలించినచో వారు జాతి, ధర్మం, తెగల తారతమ్యం లేకుండా ప్రతీ ధర్మ వాసులకు సర్వ జాతులకు ప్రచారం చేసి సత్ సందేశాన్ని స్పష్టంగా చేరవేసినారని తెలుస్తుంది. మరియు వారు అత్యంత ప్రేమాభిమానంతో వివేక విజ్ఞానంతో సహనము ఓర్పుతో ప్రతి విరోధికి సమాధానమునిచ్చారు. కావున సందర్భోచితముగా వారి పవిత్ర జీవితం ఆధారంగా అల్లాహ్ వైపు ఆహ్వాన కార్యముల సంఘటనలను ప్రవేశపెట్టెదను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) 1891లో లుధియానాలో ఉండగా అక్కడ తీవ్రమైన వ్యతిరేకత ఉండేది. ఈ విపత్కర పరిస్థితుల్లోనూ దైవదూతలు సత్ స్వభావులను దైవ నియమితుని జమాత్‌లోకి తీసుకొస్తుండిరి. ఆ సమయములో అహ్మదియేతరులు మౌల్వీ గులామ్ నబీ సాహెబ్ అను ప్రముఖ పండితున్ని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)తో చర్చించుటకై పోటీగా నిలిపిరి. మౌల్వీ సాహెబ్ లోపలికి వెళ్ళి "తవఫ్ఫా" భాగంపై చర్చిస్తుండగానే వారి ఆలోచనలో అద్భుతమైన మార్పు వచ్చింది. శత్రువు ప్రాణ మిత్రుడైనాడు. కాని బయట వేలమంది ఇక మీర్జా పట్టుబడ్డాడని "తౌబాహ్" చేయవలసినదేనని సంతోషముతో నిరీక్షిస్తున్నారు. కానీ మౌల్వీ సాహెబ్ బయటకు ఇలా తన సందేశాన్ని పంపిరి : "నేను సత్యాన్ని గ్రహించినాను. మీతో నాకు సంబంధము లేదు. ఒకవేళ మీరు రక్షింపబడాలన్నచో ఈ ఇమామ్‌ను విశ్వసించి విధేయులు కండి .... ఈ గులామ్ నబీ (ప్రవక్త విధేయుడు) వీరిని ఎట్లు వదలగలడు ? వీరే మసీహ్ మౌవూద్ మరియు ఇమామ్ మెహ్దీ" (తజ్కిరతుల్ మహ్దీ మొఅల్లిఫ్ పీర్ సిరాజుల్ హక్ నోమానీ (ర) పుట 138, 139)

హజ్రత్ యాకూబ్ ఆలీ సాహెబ్ ఇర్ఫానీ (ర) తన పుస్తకం హయాత్ అహ్మద్‌లో ఇట్లు పేర్కొనిరి : "హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స), లాలా మలావామిల్‌ల సంభాషణ, సమావేశాలలో ఇస్లాం ప్రచారమే ముఖ్య ఎజెండాగా ఉండేది. వారు (అ) తన మొట్టమొదటి పరిచయంలోనే ఇస్లాం ప్రచారాన్ని ప్రారంభించిరి. లాలా మలావామిల్ ఇలా తెలిపిరి : ముసల్మానులు ఇషా నమాజ్‌కు ముందు ఎవరికైనా ఇస్లాం ప్రచారం చేయుట విధియోమోనని నేను భావించాను. ఎందుకనగా మీర్జా సాహెబ్ నమాజ్‌కు ముందు ఈ విధిని తప్పనిసరిగా చేసేవారు".

(హయాత్ అహ్మద్ అజ్‌యాకూబ్ అలీ ఇర్ఫానీ (ర) సంపుటి 1, భాగం 2, పుట 149).

హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) పత్రికలలో వ్యాసాల ప్రచురణ, పద్య రచనల, ఉత్తరాల, ప్రకటనల ద్వారా మరియు 80కి పైగా పుస్తక రచనల ద్వారా అల్లాహ్ వైపు ఆహ్వాన అద్భుత కార్యాన్ని నిర్వర్తించినారు.

హజ్రత్ ముఫ్తీ ముహమ్మద్ సాదిక్ సాహెబ్ (ర.జి) ఇలా తెలిపిరి. "వేసవి కాలంలో ఒకసారి హజ్రత్ (అ) సాహెబ్ గారి గదిలో కొందరు యువకులు ఉండగా కీ॥శే॥ మౌల్వీ అబ్దుల్ కరీం సాహెబ్ (ర.జి) గదిలో చాలా వేడిగా ఉంది. ఫ్యాన్ పెట్టాలని విన్నవించారు. అప్పుడు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఇలా తెలిపిరి : ఫ్యాన్ పెట్టించవచ్చు. కానీ చల్లని గాలి వల్ల నిద్రలోకి జారుకున్నచో ఈ వ్యాసం ఎలా పూర్తవుతుంది.

అనగా ! కష్టనష్టాలలోనూ, సుఖదుఃఖాలలోనూ ఇస్లాం ఆహ్వాన కార్యము ఆగరాదు.

పాఠకులారా ! ప్రపంచమంతా ఇస్లాం ప్రచారం చేయాలని, ఈ దేశంలోనూ ఏకత్వ వాద ప్రచురణ జరగాలని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) హృదయపూర్వకంగా కాంక్షించారు. హజ్రత్ ముఫ్తీ ముహమ్మద్ సాదిక్ సాహెబ్ (ర.జి) ఇలా పేర్కొన్నారు : ఒకమారు హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)తో ఒక గదిలో ఉండగా హుజూర్ ఒక పుస్తక రచనలో నిమగ్నమై ఉన్నారు. అప్పుడు ఒక వ్యక్తి గట్టిగా తలుపును తట్టినాడు. వారు (అ) నాతో ఎవరో, ఎందుకు వచ్చారో కనుక్కోమన్నారు. నేను తలుపు తెరవగానే తలుపు తట్టువారు మౌల్వీ సయ్యద్ అహసన్ అమ్రోహి పంపినారని, తాను ఈ రోజు ఒక అహ్మదియ్యేతర మౌల్వీని వాదనలో ఓడించానను శుభవార్తను హుజూర్‌కు అందించుటకు పంపినారని తెలిపిరి. హజ్రత్ ముఫ్తీ సాహెబ్ ఈ విషయాన్ని హుజూర్‌కు విన్నవించగా వారు నవ్వుతు ఇలా అన్నారు. వారి తలుపు తట్టు విధానం, విజయ ప్రకటనతో యూరప్ అంతా ముసల్మాను అయినదా అని నేను భావించితిని.

అమెరికాలో వారి హయాంలోనే అలెగ్జాండర్ రసెల్ వెబ్ సాహెబ్ మొట్టమొదట ఇస్లాం స్వీకరించిరి. అనంతరం ఇస్లాం శత్రువు అలెగ్జాండర్ డూయి, అతని సంస్థ వినాశన సంకేతం నవ ప్రపంచానికి వీరిని సుపరిచితులను చేసింది. హుజూర్ రచనల ఆంగ్ల అనువాదం రియ్యూయి ఆఫ్ రిలిజన్స్ ద్వారా వారి జీవితములోనే తూర్పు, పడమర దేశాలకు అందినాయి. వీటి పట్ల ప్రపంచ మేధావులు, వివేకవంతులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. రష్యా సంస్కర్త కోంట్ టాల్‌స్టాయ్ 29 జూన్, 1903లో ఒక పుస్తకం వ్రాసిరి. అందులో వీరి వ్యాసాలలో అద్భుతమైన సత్యాధారిత ఆలోచనలు వ్యక్తం చేయబడ్డాయి అని అంగీకరించిరి.

1893లో సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) దైవ వాణి సహాయంతో స్పష్టమైన అరబీలో "అత్తబ్లీఘ్" అను ఉత్తరం వ్రాసిరి. దీని ద్వారా భారతదేశము, అరబ్, ఇరాన్, టర్కీ, మిసర్ మరియు ఇతర దేశాల గురువత్వము, పీఠాధిపతులు, తపస్వీలకు, సూఫీలకు, మఠాధిపతులకు సత్ సందేశాన్ని పంపినారు. అత్తబ్లీఘ్‌ను గూర్చి ఒక అరబ్ పండితులు ఇలా అన్నారు. దీనిని చదివి పొందిన అనుభూతి వల్ల తలక్రిందులుగానే ఖాదియాన్ రావాలనుకున్నాను. ప్రముఖ పండితుడు సయ్యద్ ముహమ్మద్ షామీ దీనిని చదవగానే ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణము ఇటువంటి వాక్యములు అరబ్ వారు వ్రాయలేరు. వారు తుదకు దీని ప్రభావంతోనే బైఅత్ చేసినారు.

వారు (అ) అల్లాహ్ వద్దకు హృదయభారం, ఆవేదనతో పిలుచుట వల్ల పవిత్ర ఆత్మలు వారి వద్దకు లాక్కు రాబడ్డాయి. చెట్టు తన ఫలాలతో గుర్తించబడుతుంది. ప్రచార ప్రయత్నం వల్ల వారికి అల్లాహ్ తాలా ఈ

ముఖ్య విధిని నిర్వర్తించుటకై తమ సర్వస్వాన్ని త్యాగం చేస్తూ తుదకు ప్రాణ త్యాగానికి సైతం వెనుకాడని త్యాగధనులను ప్రసాదించినాడు. కాబూల్ భూమిపై హజ్రత్ సాహెబ్జాదాహ్ అబ్దుల్ లతీఫ్ (ర.జి) గారి గొప్ప సహనం, వీరత్వంతో తన రక్తాన్నిచ్చి విశ్వసనీయతను ప్రదర్శించినారు.

హజ్రత్ హాఫీజ్ మోల్వీ నూరుద్దీన్ భేర్వీ (ర.జి) హుజూర్ (అ) గారు ఇలా వ్రాసిరి. "మీరు అనుమతించినచో నేను ఉద్యోగానికి రాజీనామా చేసి రాత్రింబవళ్ళు మీ సేవలోనే ఉంటాను. లేదా మీరాజ్ఞాపించినచో ఈ బంధాన్ని తెంచుకుని ప్రజలను సత్య ధర్మంవైపు ఆహ్వానించుటకు ప్రపంచంలో తిరుగుతూ ఆ మార్గములోనే నా ప్రాణాన్ని సైతం ఇచ్చెదను.

(ఫతహ్ ఇస్లాం పేజీ నెం.36)

అల్లాహ్ తాలా అనుగ్రహాలను ప్రస్తావిస్తూ హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) ఇలా తెలిపిరి. "నేను చిరు విత్తనములా నాటబడినాను. తర్వాత వేల కాళ్ళ క్రింద నలుపబడ్డాను. జడిగాల్పులు, తుఫానులు వచ్చినాయి. ఒక వరదలా నా ఈ చిరు విత్తనాన్ని నాశనం చేయుటకు వచ్చిననూ ఈ ఆపదలన్నిటి నుండి నేను రక్షింపబడతానని ఎవరు భావిస్తారు. అల్లాహ్ దయ వలన ఈ విత్తనం వృధా కాలేదు. పెరిగి పెద్దదై నేడు ఒక మహా వృక్షమైనది. దీని క్రింద లక్షలమంది సేద తీరుతున్నారు.

అల్లాహ్ దయవల్ల నేడు 206 దేశాలలో ఈ వృక్షపు శాఖలు విస్తరించినాయి.

అనగా ! ప్రజలారా ఇక ఈ తోటలోనే సుఖము, సౌఖ్యము కలదు. యుద్ధభూమిలోని సైనికులవలే త్వరగా వచ్చు సమయం ఇది.

సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)కు అల్లాహ్ వైపు ఆహ్వాన రంగములో లభించిన విజయాన్ని ప్రస్తావిస్తూ సయ్యద్నా ముస్లిహ్ మౌవూద్ (ర.జి) దావతుల్ అమీర్ అను తన పుస్తకం 256 పుటలో ఇలా పేర్కొన్నారు. "తుదకు అల్లాహ్ తాలా అన్నదే జరిగింది. ఒంటరిగా ఒక వ్యక్తి తన ప్రాంగణంలో అటూఇటూ కదులుతూ దైవవాణులు వ్రాస్తూ ప్రపంచమంతా తనను స్వీకరించునని ప్రకటించినాడు. కానీ ఆ సమయములో ఆయన ఆ ప్రాంతం వారికే తెలియదు .... అల్లాహ్ తాలా సహాయ సహకారాలతో లేచిన మేఘాలవలే గర్జించి ఆకాశమంతా వ్యాపించి అవి భారతదేశం, ఆఫ్ఘనిస్తాన్, అరబ్, మిసర్, బుకారాలలోనూ కురిసాయి. తూర్పు ఆఫ్రికా, మారిషస్ దీవులు, దక్షిణాఫ్రికా, ఉత్తర అమెరికా దేశాలైన నైజీరియా, కోల్ట్ ఘోష్, సెరాల్యూన్‌లలోనూ కురిసాయి. అది ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ మరియు జర్మనీ ఇంకా రష్యాకు చెందిన ప్రాంతాలను సైతం జలమయం చేసింది. అమెరికాలోనూ ఫలాలనిచ్చింది. నేడు మసీహ్ మౌవూద్ జమాత్ లేని ఖండమేదీ ప్రపంచంలో లేదు. మరియు ఏ ధర్మాన్ని కూడా వదలకుండా తన భాగాన్ని తీసుకున్నది. క్రైస్తవులు, హిందువులు, పారసీయులు, సిక్కులు, యూదులు సమస్త జాతుల వారు వారిని విశ్వసించినారు. ఇది అల్లాహ్ తాలా వాక్కు కానిచో ముందే ప్రకటించినట్లు ఎలా సాధ్యమయ్యింది ? యూరప్, అమెరికా ఇంతకుముందు ఇస్లాంను తినేవి. కానీ మసీహ్ మౌవూద్ (అ.స) ద్వారా ఇప్పుడు ఇస్లాం వీరిని తినుటకు విచిత్రము .... ఇతర వర్గాల చేతిలో అపజయంపై అపజయం చూస్తూన్న ఇస్లాం ఇప్పుడు మసీహ్ మౌవూద్ (అ.స) దుఆలతో శత్రువును ప్రతీ రంగములోనూ ఓడించి అభివృద్ధి చెందుతున్నది.

అనగా ! సత్యము వైపు ఆహ్వానించుటకు ఆకాశముపై ఒక ఉత్సాహము కలదు. మరియు సత్ స్వభావులపై దైవదూతల అవతరణ జరుగుతున్నది.

పాఠకులారా ! ఖుదా తాలా నుండి వచ్చువారిని తీవ్రముగా వ్యతిరేకించుట ప్రపంచ సాంప్రదాయము. వీరి (అ) తోనూ అలాగే జరిగింది. కానీ తన విధిని నిర్వర్తించుటలో ఎన్నడూ ఆగిపోలేదు. అలసిపోలేదు. వీరు అత్యంత కఠిన పరిస్థితులలోనూ అనితర సాధ్యమైన సహనము, స్థిరత్వాన్ని ప్రదర్శిస్తూ అల్లాహ్ వైపు ఆహ్వాన పవిత్ర కార్యాన్ని నెరవేర్చినారు.

వారు 27, ఏప్రిల్, 1908లో లాహోర్ విచ్చేసి ఉపదేశము, ఉపన్యాసాలను ప్రారంభించినారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ అయస్కాంతమువైపు ఇనుము ఆకర్షించబడినట్లు ప్రజలు లాక్కురాబడ్డారు. ఈ దృష్ట్యాన్ని మోల్వీలు సహించలేక పోయేవారు. హజ్రత్ మోల్వీ అబ్దుర్రహ్మాన్ ఖాజి (ర.జి) ఇలా పేర్కొన్నారు. ''(మోల్వీలు) సహించలేనంతగా దూషించి మనసులు గాయపరిచేవారు. గత్యంతరం లేక హజ్రత్ గారికి కొందరు స్నేహితులు తమ బాధను వ్యక్తంచేయగా హుజూర్ గారు "గాలియా సున్‌కే దుఆదో పాకే దుఖ్ ఆరామ్ దో" అని ఉపదేశించిరి".

"సహనము వహించుము వారి దూషణలను లక్ష్యపెట్టకుము. సహనానికి పుణ్యము కలదు. ముఖము త్రిప్పుకుని, చెవులు మూసుకుని విచ్చేయుము. హుజూర్ గారు ఈ ఉపదేశం శుభ ఫలితాలను తీయని ఫలాలను అందించినది. తీవ్ర వ్యతిరేకతలోనూ సత్ స్వభావము, పవిత్ర అంతరము గల మానవులు ఆ కాలంలో బైఅత్ చేసినారు. వారి పేర్లను మా పత్రికలో ప్రచురించుటకు స్థానమే లేకపోయింది'.

(సిరతుల్ మెహ్దీ సంపుటి 2, తత్మా పుటలు 388, 389)

పాఠకులారా ! అల్లాహ్‌వైపు ఆహ్వాన విశాల మైదానములో తీవ్ర ఆటంకాల, కఠిన వ్యతిరేకతలోనూ శత్రువుకు ప్రేమాభిమానాలతో మొదలుతూ ప్రతీ చెడుకు మంచితో సమాధానమునిచ్చుట వారి స్వభావంలో భాగమై ఉండెను. ఈ విషయాన్ని వారి వ్యతిరేకులు సైతం అంగీకరించారు. ఇక్కడ వ్యతిరేకుల కొన్ని విమర్శలను ప్రవేశపెట్టెను.

ఒక క్రైస్తవ రచయిత హెచ్.ఎ.వాల్టర్ ఇట్లు వ్రాసిరి : "మీర్జా సాహెబ్ బేధాభిప్రాయ ప్రకటన, వ్యతిరేకుల తీవ్ర వ్యతిరేకత, పరిహాసంలో చూపిన సాహసం ఖచ్చితంగా ప్రసంశనీయము". (ఆంగ్ల రిసాలా అహ్మదియ్య మూమెంట్).

వారి మరణముపై ఆర్యుల పత్రిక ఎడిటర్ ఇట్లు వ్రాసిరి : "వేల వ్యతిరేకతలలోనూ తడబడక మీర్జా సాహెబ్ తన తుది శ్వాస వరకు లక్ష్య సాధనలో నిమగ్నమైయున్నారు" (రిసాలా లాహోర్ నూర్)

ఆర్యులను నిస్సందేహంగా సత్య ధర్మము వైపు ఆహ్వానించుటకు వారు తీవ్రంగా కృషి చేసినారు. ఆర్య సమాజాన్ని 1875 ముంబైలో స్వామి దయానంద సరస్వతి స్థాపించిరి. ఇతర వ్యతిరేకుల వలె వీరు ఇస్లాంను తీవ్రంగా వ్యతిరేకించి, హిందువులలో ముసల్మానుల పట్ల విద్వేషాన్ని రగిల్చి ప్రపంచమంతా ప్రాచుర్యం పొందదలచినారు.

ఆర్య సమాజానికి పోటీగా వారు (అ) ఖుర్‌ఆన్ మజీద్ స్పష్టమైన నిదర్శనాలను చూపి ఇస్లాం సేవా హక్కును నెరవేర్చినారు. సయ్యద్నా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) నిదర్శనాలు, సంకేతాలతో చర్చలు జరిపి బహుమాన సవాళ్ళతో ప్రచురణ, రచనతో "సుర్మ చష్మ ఆర్య" "నసీమ్ దావత్" మరియు "ఖాదియాన్ కే ఆర్య ఔర్ హమ్" ద్వారా ఆర్యులకు ప్రచారం చేసిరి.

వారి ఈ కృషిని గౌరవిస్తూ వకీల్ వార్తా పత్రిక ఎడిటర్ ఇట్లు వ్రాసిరి : "ఆర్య సమాజానికి పోటీగా వీరి రచనలతో ఒక విషయము స్పష్టమవుతున్నది ఏమనగా భవిష్యత్తులో మేము ఎంత దృఢ నివారణ చర్యలు చేపట్టినప్పటికీ ఈ రచనలను విస్మరించలేము".

(రాబోవు సంచికలో)

EDITOR
SYED RASOOL NIYAZ
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
www.alislam.org/badr

REGISTERED WITH THE REGISTER OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
The Weekly **BADAR** Qadian బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
POSTAL REG NO GDP-38/2017-2019, Vol. 2. Thursday, 30 Nov 2017 Issue No. 48

MANAGER
NAWAB AHMAD
Tel : +91-1872-224757
Mobile. : +91 94170-20616
e-mail:managerbadrqnd@gmail.com

ANNUAL SUBSCRIPTION:Rs.300/- (Per Issue: 6/- ) (WEIGHT: 20-50, grms / issue)

# హజ్రత్ ఉమ్ముల్ ముమినీన్ సయ్యదహ్ నుస్రత్ జహాం బేగం జీవిత చరిత్ర

## (సంతాన శిక్షణ కోణంలో)

### ఉపన్యాసము : వార్షిక బహిరంగ సభ ఖాదియాన్

హజ్రత్ అమ్మాజాన్ (రజి) హజ్రత్ మిర్జా నాసిర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్‌ను రాబోవు తరాలకు ఒక ఉదాహరణగా నిలుపుటకు దుఆల ద్వారా గొప్ప శిక్షణ చేసిరి. ఈ విషయమును హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాలిస్ రహ్మహుల్లాహ్ ఖిలాఫత్ తర్వాత మొదటి ఉపన్యాసములో ఇట్లనిరి.

“నాకు లభించినటువంటి తల్లి అనగా హజ్రత్ అమ్మాజాన్ (రజి) నాకు శిక్షణనిచ్చిరి. పవిత్ర సతీమణుల తర్వాత అటువంటి తల్లి ఎవరికి లభించలేదు. ప్రపంచములోని ఏ మానసిక నిపుణుడు చేయలేని విధముగా వారు శిక్షణనిచ్చేవారు”. మనము కూడ దైవకృపానుసారము హజ్రత్ అమ్మాజాన్ (రజి) అడుగుజాడలలోని నడిచి మన బాలలకు సరియైన శిక్షణ ఇచ్చేవారమగుదుముగాక! ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనము “స్వర్గము తుల్లుల పాదముల క్రింద నున్నదను విషయమునకు సరైన అర్హులగుదుముగాక! ఆమీన్

హజ్రత్ అమ్మాజాన్ (రజి) ఎంతో సాధారణ స్వభావము కలిగియుండిరి. వారి వస్త్రధారణ ఎంతో సున్నితమైన, సాధారణ, ముసుగు పరంగా ఉత్తమముగా యుండేది. సామాన్యముగా వారు ఢిల్లీ వస్త్రధారణ అయిన దగ్గరి పైజామా, పొడగాటి చొక్కా, పొడగాటి చున్నీ ధరించేవారు. సుగంధమును హజ్రత్ అమ్మాజాన్ (రజి) చాలా ఇష్టపడేవారు. దక్షినపు అగర్‌బత్తీ, బర్‌మఖీ ఇష్టముగా ఉపయోగించేవారు. పరిశుభ్రత పట్ల అతిగా శ్రద్ధ తీసుకునేవారు. తమ దుస్తులతో పాటు గృహమును పరిశుభ్రముగా యుంచేవారు. వారి గది సుగంధముతో కళకళలాడేది. వారి కొరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అత్తరు, మల్లెపువ్వుల నూనె ప్రత్యేకంగా తెప్పించేవారు.

వారు ఎంతో ఆనంద స్వభావము కలిగియుండిరి. నడిచి విహారముకు పోవుట వారికి చాలా ఇష్టముండేది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జీవితములో వారితో కూడ నడిచి విహారమునకు పోయేవారు. ఉదయం నమాజ్ తర్వాత పోయేవారు. మొదట చిరంజీవులు, మిత్రులు, జమాఅత్ సభ్యులైన విధేయుల గృహములకు పోయేవారు. అందరి యోగక్షేమాలు అడిగి తెలుసుకునేవారు. రోగులను పరామర్శించేవారు. పిల్లలకు చికిత్స చేసేవారు. సాయంత్రం కూడ విహారమునకు పోయే వారు.

సంక్షిప్తముగా చెప్పాలంటే వారు గొప్ప సద్గుణములు కలిగియుండిరి. ప్రియమైన యజమాని హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం సత్‌ప్రవర్తనలు, పద్ధతి, హదీసును పూర్తిగా అనుసరించేవారు. వారి ఈ ఉన్నత ఉదాహరణను జమాఅత్ చూచినది. వారిని ప్రేమించి, ఆప్యాయతను పొందినది. వారు జమాఅత్ కొరకు నిజమైన తల్లిని మించి యుండిరి.

వారి రజియల్లాహు అన్‌హు మృతి సమీపించినప్పుడు జమాఅత్ మొత్తం ఎంతో ఎక్కి ఎక్కి విలపించెను. రోధించుచు దైవ స్థానములో తమ నిజమైన తల్లి కొరకు యాచించునట్లు దుఆ చేసెను. కాని దైవ నిర్ణయము సమీపించెను. అతని పిలుపు వచ్చియుండెను. 25 రోజులు అనారోగ్యముగా గడిపి 20 ఏప్రిల్ 1952 తేదీన పరమపదించిరి. ఆ ప్రియమైన గొప్ప తల్లి మనలను విడిచి తమ నిజమైన పోషకుని వద్దకు వెళ్ళిపోయిరి. ---

موت نے چھینا ہے ہم سے جسم خاکی بالیقیں　　چھین لے وہ یاد بھی تیری یہ ممکن ہی نہیں
تیرے جانے سے تیری یادیں تو جا سکتی نہیں　　کارنامے تیرے تاریخیں بھلا سکتی نہیں

అనగా నిశ్చయముగా మరణము మనతో శరీరమును లాక్కొనెను. కాని ఆ స్మరణను నీవు లాక్కొనలేవు. నీవు వెళ్ళిపోవడంతో నీ స్మృతులు వెళ్ళిపోలేవు. నీ ఘనకార్యములను చరిత్ర విస్మరించలేదు.

కఫన్ కొరకు హజ్రత్ అమ్మాజాన్ (రజి) ఖాదియాన్ నుండి ఒక వస్త్రము తీసుకొనిపోయియుండిరి. దీనిని నా కఫన్ కొరకు పెట్టుకున్నాని తరచు అనేవారు. దీనితో పాటు కఫన్‌తో తొడిగించుటకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ధరించిన ఒక చొక్కా కూడ యుండెటను. కనుక ముందుగా వారికి ఆ పవిత్ర చొక్కా తొడిగించి అదే కఫన్ తొడిగించబడెను. బహిష్తి మఖ్బరహ్ రబ్వాలో తాత్కాలికముగా వారిని సమాధి చేయనైనది.

హజ్రత్ అమ్మాజాన్ (రజి) మరణము తర్వాత హజ్రత్ నవాబ్ ముబారకహ్ బేగం రజియల్లాహు అన్‌హా ఒక వ్యాసములో ఇట్లు వ్రాసిరి.

“హజ్రత్ అమ్మాజాన్ (రజి) అసాధారణ రీతిలో ప్రేమించే తల్లిగానె కాదు. వారు ఈ లోకములో లేనందుకు సత్‌ప్రస్తావన జరగాలని మాత్రమే కాదు. నాకు వారితో ప్రత్యేక ప్రేమానురాగం యున్నదనే కాదు, వాస్తవముగా హజ్రత్ అమ్మాజాన్ (రజి) ను అల్లాహ్ అవతారపురుషునికి ఎన్నుకునే విధముగా అర్హురాలిగా తీర్చిదిద్దెను. వీరిని తమ ప్రత్యేక అనుగ్రహముగా చేసి తమ అవతారునికి ప్రసాదించెను”. ..... నా తల్లి నిరుపమాణ తల్లి. అహ్మదీయులందరి తల్లి జిందాబాద్, జిందాబాద్. హజ్రత్ నుస్రత్ జహాం బేగం సాహిబహ్”.

అన్ని రకాలుగా గర్వించదగ్గ పవిత్ర స్త్రీ వ్యక్తిత్వము కలిగియుండిరి హజ్రత్ అమ్మాజాన్ (రజి). ఒక గొప్ప సత్పురుషుని కుమార్తె వారు. ఆచరణాత్మక విద్యావంతు సోదరి వారు. హజ్రత్ ఇమాముజ్జమాన్, వర్తమాన మహ్దీ సతీమణి వారు. శుభశార్తతో కలిగిన సంతానమునకు తల్లి వారు. ఉత్తమోత్తమ సద్గుణములు కలిగియున్న వారిని మా తల్లిగా ప్రసాదించెనని వారి ఉన్నత వ్యక్తిత్వముపై జమాఅత్ ప్రతి సభ్యునికి గర్వము యుండెను. అవునవును! జమాఅత్ సభ్యులను తమ పిల్లలని అనే తల్లి.

بے صداؤں کی صدا اے بے زبانوں کی زباں　　تا ابد قائم رہے تیری وفا کی داستانیں
تیرا وجود نعمتِ عظمیٰ سے کم نہ تھا　　احسان تھا وہ ہم پہ خدائے کریم کا
وہ دور کیف آفریں یوں ختم ہوگیا　　جنت سے گویا آیا تھا جھونکا نسیم کا

అనగా ధ్వని లేని వారి ధ్వని, నాలుక వారికి తల్లి, నీ విశ్వసనీయత కథలు ప్రళయ దినము వరకు యుండుగాక! నీ ఉనికి గొప్ప అనుగ్రహము కంటే తక్కువ కాకుండెను. వారు మాపై దైవ ఉపకారముగా యుండిరి. ఆ మహా అద్భుత యుగము ముగిసిపోయినది. స్వర్గము నుండి ఒక పరిమళం వచ్చినట్లు వచ్చెను.

اللھم صل علی محمد و علیٰ آل محمد و بارک وسلم انک حمید مجید

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz